నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
శుక్రవారం | ఆగస్టు 02, 2024 | www.navatelangana.com

శ్రీశైలం డ్యాం సమీపంలో చిట్యాల వాసి గల్లంతు



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం వాసి చొప్పరి యాదయ్య గురువారం శ్రీశైలం డ్యామ్ గేట్లు ఎత్తడంతో తన మిత్రులతో కలిసి చూడడానికివెళ్లాడు. దోమల పెంట వద్ద కృష్ణా నదిలో స్నానం చేస్తుండగా అకస్మాత్తుగా వరద ఉధృతి పెరగడంతో అదుపు తప్పి నదిలో కొట్టుకుపోయాడు.

ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టర్

ప్రతినెల నిర్వహించే సాధారణ తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరచిన గోదామును తనిఖీ చేశారు. ఈవీఎం గోదాము వద్ద భద్రతను, పరిసరాలను ఆయన పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మోతిలాల్, ఎన్నికల విభాగం డిటి విజయ్, కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.





గతేడాది తీవ్ర కరువుతో దర్శనమిచ్చిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ఆయకట్టు నేడు జలకళలతో ఆశలు చిగురించాయి. ఎగువ రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు పడడం వల్ల దిగువలో ఉన్న నీటి ప్రాజెక్టులు వరదనీరుతో కళకళలాడుతున్నాయి. 15రోజులుగా పెద్ద ఎత్తున వరద నీరు వస్తుండడంతో ఎగువలో ఉన్న ప్రాజెక్టులు ఇప్పటికే నిండుకుండలా మారాయి. ప్రాజెక్టులోకి వచ్చిన నీటిని దిగువకు వదులుతున్నారు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో ఉన్న శ్రీశైలం నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు ఆశించిన కంటే ఎక్కువ మోతాదులో వరదనీరు వచ్చి చేరుతుంది. ఇప్పటికే శ్రీశైలం ప్రాజెక్టు గేట్లను ఎత్తి దిగువన ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీటిని వదులుతున్నారు. దీంతో సాగర్ ప్రాజెక్టుకు రోజు లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. త్వరలోనే నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారనుంది. దీంతో ఎడమకాలకు నీటిని విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గురువారం రాత్రి శ్రీశైలం నుండి 4లక్షలా38వేల క్యూసెక్కుల నీటిని సాగర్‌కు వదిలారు. దీంతో ప్రాజెక్టులో నీళ్లు గేట్లకు తాకుతున్నాయి. ఈ నేపథ్యంలో నేడు ఉదయం ఎడమకాలువకు నీటిని విడుదల చేయనున్నారు.

కృష్ణమ్మ పరవళ్లు...

- సాగర్ కు పోటెత్తిన వరద నీరు..!!
- త్వరలోనే నిండుకుండలా సాగర్ ప్రాజెక్టు
- నేడు ఎడమ కాలువకు నీటి విడుదల
- ఆయకట్టు రైతుల్లో చిగురించిన ఆశలు
- ముమ్మరంగా సాగుతున్న వరి నాట్లు

నవతెలంగాణ- మిర్యాలగూడ

ఎగువ రాష్ట్రాల్లోఅతి భారీ వర్షాలు కురవడం వల్ల దిగువలో ఉన్న ప్రాజెక్టులకు వరద నీరు పెద్ద ఎత్తున వచ్చి చేరుతుంది. పక్ష రోజులుగా వరదనీరు పెద్ద ఎత్తుగా వస్తున్నందున ఎగువలో ఉన్న ప్రాజెక్టులు నిండిపోయాయి. ఎగువలో ఉన్న అల్మట్టి, నారాయణపూర్, ఉజ్జిని, జూరాల, తుంగభద్ర ప్రాజెక్టులు ఇప్పటికే నిడిపోయాయి. శ్రీశైలం ప్రాజెక్టులో గరిష్ట నీటిమట్టం 885 అడుగులు 215.81 టీఎంసీలు ఉండాల్సిఉండగా ప్రస్తుతం 879.30 అడుగులు 184.70 టీఎంసీలు నీరు నిలువ ఉంది. ప్రతిరోజు శ్రీశైలం ప్రాజెక్టుకు 4,52,583 నీరు వచ్చి చేరుతుంది. ఈ ప్రాజెక్టు నుండి అవుట్ ఫ్లో రూపంలో 1,62,466 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.

సాగర్ ప్రాజెక్టు విషయానికి వస్తే 590 అడుగులు 312.05 టీఎంసీలు గరిష్ట నిల్వ నీరు ఉండాల్సి ఉన్నప్పటికీ గురువారం మధ్యాహ్నం 12 గంటల నాటికి 533.80 అడుగులు 175.65 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. గురువారం రాత్రి వరకు శ్రీశైలం ప్రాజెక్టు నుండి సాగర్‌కు 4లక్షలా 38వేల క్యూసెక్కుల వరదనీరు వస్తుంది. అవుట్ ఫ్లో రూపంలో మెయిన్ పవర్ ప్రాజెక్టుకు 7022 క్యూసెక్కులు, కుడికాలువకు 6,979 క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ (ఎంఆర్పి)కి 900 క్యూసెక్కులు మొత్తం 14,901 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. నేడు ఎడమ కాలువకు నీటిని విడుదల చేయనున్నారు. సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలోని మొదటి, రెండవ జోన్ పరిధిలో ఉన్న 6.25 లక్షల ఎకరాలకు నీటిని విడుదల చేయనున్నారు. నల్లగొండ జిల్లాలో లక్షా45 వేలా 720 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో రెండు లక్షలా 29వేలా 961 ఎకరాలకు ఆయకట్టుకు సాగునీరు అందనుంది.

ఉమ్మడి జిల్లాలో ముమ్మరంగా పంటల సాగు



ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రస్తుత వానా కాలం సీజన్లో ముమ్మరంగా పంటలు సాగుతున్నాయి. నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో వరి పత్తి పంటలతో పాటు ఇతర వాణిజ్య పంటలు కూడా పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారు. గతంలో కంటే ప్రస్తుతం వరి, పత్తి పంటల సాగు విస్తీర్ణం పెరిగింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇటీవల కాలంగా ఆశించిన మేరకు వర్షాలు కురవడంతో పంటలు సాగు చేస్తున్నారు. ఇప్పటికే 50శాతంకు పైగా పత్తి పంట సాగైంది. నాగార్జునసాగర్ ఎడమకాలువ పరిధిలో సాగునీరు వస్తుందనే ఆశతో అన్నదాతలు దుక్కి దున్ని నాట్లు వేసుకుంటున్నారు. ఎక్కువ మంది రైతులు బోర్లు బావుల కింద ఇప్పటికే నాట్లు వేసుకున్నారు. సాగర్ ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున వర్షపు నీరు వస్తుండడంతో సాగునీరు వస్తుందని పంటల సాగును ముమ్మరం చేశారు. సాగు విస్తీర్ణం కంటే అధికంగా ఈసారి వరి పంట సాగయ్యే అవకాశం కనిపిస్తుంది. దీంతో గ్రామాల్లో వ్యవసాయ పనుల నిమిత్తం అన్నదాతలు బిజీబిజీగా గడుపుతున్నారు. ఎక్కడ చూసినా పచ్చని పంట పొలాలు దర్శనమిస్తున్నాయి. ఇప్పటికే సగం పైగా పంటలు సాగు కాగా ఈనెల చివరి నాటి వరకు వరి పంటను సాగు చేసుకునే అవకాశం ఉండడంతో విస్తీర్ణం కంటే అధికంగా సాగయ్యే అవకాశం కనిపిస్తుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ అధకారులు అవసరమైన యూరియా, ఎరువులను అందుబాటులో ఉంచుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వం లక్షా 50వేల వరకు రుణమాఫీ చేయగా రైతు భరోసా కింద పెట్టుబడుల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు.

నల్గొండ, సూర్యాపేట జిల్లాలో ప్రస్తుతం సాగైన పంటల వివరాలు (ఎకరాల్లో)

పంటలు	నల్గొండ	సూర్యాపేట	యాదాద్రిభువనగిరి
1. పత్తి	4,99,788	90, 000	99000
2. వరి	71,058	4,65,800	1,40000
3.మిర్చి	2579	21000	-
4.జొన్నలు	218	0	53
5.పెసర	193	1500	52
6.మొక్క జొన్న	48	75,000	30
7.వేరుశెనగ	37	400	-
8.చెరుకు	14	300	-
9. ఫాంఆయిల్	2200	-	-
10. కందులు	2579	2400	2600

రైతు భరోసా విడుదల చేయాలి

- ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలి
- సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ -నార్కట్‌పల్లి



రైతులకు అండగా ఉండాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే ప్రస్తుత సాగుకాలానికి రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన ఆ పార్టీ మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీలో ఎలాంటి కొర్రీలు పెట్టకుండా రుణం తీసుకున్న ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ కల్పించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీలో ఉన్న ఇబ్బందులను త్వరితగతిన అధిగమించి రైతులకు అండగా ఉండాలని కోరారు.

ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాలను సంపూర్ణంగా త్వరితగతిన అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. నల్లగొండ ఉమ్మడి జిల్లాలో 11 మంది ఎమ్మెల్యేలను ఇద్దరు ఎంపీలను ప్రజలు గెలిపించినందుకు ప్రాజెక్టులకు నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయాలన్నారు. పెంచిన పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. పాలస్తీనాపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్సార్ వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, మండల కమిటీ సభ్యులు చింతపల్లి బయన్న ,దండు రవి, ఎస్.కె నన్నేసాబ్ , కల్లూరి కంట మహేశ్వరం ,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలని ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న తెలుగు హిందీ సోషల్ టీచర్లను వెంటనే నియమించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సర్కారు బడులు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న ఉపాధ్యాయులను నియమించకపోవడంతో విద్యార్థులు సిలబసుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాఠశాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు సుమారు 500 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని , ఉపాధ్యాయుల ఖాళీలు ఉండటం సరికాదన్నారు. వెంటనే కలెక్టర్ స్పందించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు జగన్ నాయక్ ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి నుమాన్, గర్ల్స్ కన్వీనర్ ప్రసన్న నాయకులు సూర్య, అఖిల్ ,రఫీ, వెంకటేశ్వర్లు, బన్నీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు హక్కుల కోసం పోరాడాలి

- పెయింటింగ్ కార్మికుల సమావేశంలో డబ్బికార్

నవతెలంగాణ-మిర్యాలగూడ



కార్మికుల ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో మిర్యాలగూడ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెయింటింగ్ కార్మికులు నిత్యం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేసే సమయంలో అనేక ప్రమాదాలు జరిగి కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. అనేక మంది కార్మికులు చనిపోతే వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. అలాంటి పెయింటింగ్ కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు సంఘం ఎప్పుడు ముందుతుందన్నారు. ప్రతి కార్మికుడు సంక్షేమ బోర్డులో సభ్యత్వం తీసుకొని గుర్తింపు కార్డు పొందాలన్నారు. సంక్షేమ బోర్డు కార్డు ఉంటే అనేక సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, నాయకులు భవాండ్ల పాండు, ముత్యాల లక్ష్మీనారాయణ, బీఎం నాయుడు, యూనియన్ అధ్యక్షులు మంద రాజు, ప్రధాన కార్యదర్శి సైదులు నాయక్, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, అజహర్, సోములు, యాదగిరి రాజు, బుజ్జి బాబు, పల్లె వెంకన్న పాల్గొన్నారు.

మాదిగలను ముందుండి నడిపించింది కాంగ్రెస్సే

- శాసనసభలో నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ- నకిరేకల్



నాడైనా, నేడైనా మాదిగలను ముందుండి నడిపించింది కాంగ్రెస్ పార్టీనే నని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. గురువారం శాసనసభ బడ్జెట్ సమావేశాలలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పుపై మాట్లాడారు.దశాబ్దాల మాదిగ ఉపకులాల ఆకాంక్ష వారి డిమాండులను నెరవేరుస్తూ,వారి పోరాటాన్ని సుప్రీంకోర్టు గుర్తించి ఇచ్చిన గొప్ప తీర్పును స్వాగతిస్తున్నానన్నారు.నాడు తెలంగాణలో మాదిగ రిజర్వేషన్ ఉద్యమం నడుస్తున్నప్పుడు నాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి మద్దతుగా నిలిచారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగల పక్షపాతిగా ఉందన్నారు. మాదిగల కమ్యూనిటీ కష్టాలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండటం మాదిగ జాతి అదృష్టం అన్నారు. మాదిగ ఉద్యమాన్ని చీల్చి రాజకీయంగా వాడుకుంది బీఆర్ఎస్ పార్టీనే నని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటేనే దళిత వ్యతిరేక పార్టీ అన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేతగా బట్టి విక్రమార్క ఉంటే జీవించుకోలేక కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకుందన్నారు. నాడు ఇందిరాగాంధీ నుండి నేటి రాహుల్ గాంధీ వరకు భూములు, రిజర్వేషన్లు మాదిగలకు అవకాశాలు కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దళితుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

4న రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల వ్యవహార శైలి,విద్యార్థుల తల్లిదండ్రుల పట్టింపులేనితనం ఉపాధ్యాయుల బాధ్యత అనే అంశంపై బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 4న ఆదివారం ఉదయం 10గంటలకు ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఉద్యోగుల సంఘం నాయకులు మాలోత్ దశరథ్ నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశానికి విద్యార్థి సంఘాల నాయకులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యావేత్తలు, ప్రైవేట్ పాఠశాల యాజమాన్య సంఘం నాయకులు, కుల సంఘాల నాయకులతో చర్చించనున్నట్లు తెలిపారు. ఇటీవల జరుగుతున్న సంఘటనలతో ఉపాధ్యాయవర్గాల్లో ఆందోళనలు వ్యక్తమవుతుండడంతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

కాచం కృష్ణమూర్తికి ఘన నివాళులు



నవతెలంగాణ - చండూరు

తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి వర్ధంతి సందర్భంగా గురువారం గట్టుప్పల్ మండలకేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్ మాట్లాడుతూ కృష్ణమూర్తి తెలంగాణ రైతాంగ పోరాటంలో ఇబ్రహీంపట్నం, ఆరుట్ల, లోయపల్లి, నల్లగొండ ఈ ప్రాంతంలో ఆర్గనైజేషన్ పార్టీ నిర్మాణంలో చురుకుగా ఉండి , ఆనాటి భూస్వాములను వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ముఖ్య నాయకుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎండి రబ్బాని, న కర్నాటి వెంకటేశం, యాదయ్య,పెదగాని నరసింహ, మూసుకు బుచ్చిరెడ్డి,బిక్షం గాలయ్య,చంద్రయ్య,సాయిలు, యాదిరెడ్డి పాల్గొన్నారు.

ఎంపీడీవోగా జ్యోతిలక్ష్మి



నవతెలంగాణ - శాలిగౌరారం

మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జ్యోతిలక్ష్మి గురువారం బాధ్యతలు స్వీకరించారు. అధికారులకు జరిగిన సాధారణ బదిలీలలో సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం నుండి బదిలీపై శాలిగౌరారం ఎంపీడీవోగా వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న పనులను తొందరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఏసమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ప్రజల కు సూచించారు.

విద్యార్థులకు పాకెట్‌మనీ రూ.1500 ఇవ్వాలి

నవతెలంగాణ-కేతెపల్లి



విద్యార్థులకు పాకెట్‌మనీ రూ.1500 ఇవ్వాలని, పెరుగుతున్న ధరల కనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఒంటెపాక కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్సీ బోర్డు హాస్టల్‌లో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు రూ.2500 పెంచాలని డిమాండ్ చేశారు. మెనూ సక్రమంగా అమలు చేసి విద్యార్థులకు సరియైన పోషకాహారాన్ని సమయానికి అందించాలని డిమాండ్ చేశారు. ప్రతిరోజు హాస్టల్లో ఉదయం పూట పెట్టాల్సిన టిఫిను రైస్ కిచిడి మాత్రమే పెడుతున్నారని కనీసం ఇడ్లీ, పూరి ,వడా వంటి టిఫిన్లకు పేద విద్యార్థులు నోచుకోవట్లేదన్నారు. సంబంధిత ఆఫీసర్లు లేదా జిల్లా కలెక్టర్ ఇన్స్పెక్టర్ లపై శ్రద్ధ పెట్టి వెంటనే యుద్ధ ప్రాతిపదికన బాగు చేయించాలన్నారు. హాస్టల్స్ సమస్యల పరిష్కారం కోసం దశల వారీగా పోరాటాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి వంగూరు వెంకన్న , గోలి ఎల్లయ్య , పెరిక మల్లయ్య పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్‌రెడ్డి మంద బలంతో, దురహంకారంతో వ్యవహరిస్తున్నారని, మహిళల పట్ల దురుసుగా చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలను అవమానపరచడాన్ని నిరసిస్తూ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయం నుంచి సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను ఊరేగించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా మహిళ ఎమ్మెల్యేలు అయిన సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిలను అవమానించిన సీఎం రేవంత్‌రెడ్డి భేషరతుగా మహిళ లోకానికి క్షమాపణలు చెప్పాలన్నారు. నిండు సభలో ఆడబిడ్డలను అవమానించిన రేవంత్‌రెడ్డి సీఎం పదవికి అనర్హుడని అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అసెంబ్లీ సమావేశాలు ఎంతో హుందాగా కొనసాగాయని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతిపక్ష హోదాలో ఉన్నవారు డిమాండ్ చేయడం తప్పా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను పార్టీ కార్యాలయం నుంచి ఊరేగింపుగా సాగర్‌రోడ్డు మీదకు తీసుకొచ్చి దహనం చేసేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ మాజీ ఛైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆంగోతు లలితహాతీరాంనాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్, మహిళ నాయకురాలు ఎండి. షహనాజ్‌బేగం, కౌన్సిలర్లు కుర్ర చైతన్య, తిరుమలగిరి స్వర్ణలత, పట్టణ బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు పెండ్యాల పద్మ, కోదాటి రమా, ఎండి. షోయబ్, వజ్రం, ఆంజనేయరాజు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : శాసనసభలో మహిళా శాసన సభ్యురాలు అయిన సబితారెడ్డి, సునీతలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క వెంటనే క్షమాపణ చెప్పాలని మాజీ ఎంపీపీ మాధవరం సునీత జనార్దన్ రావు డిమాండ్ చేశారు. మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిల పైన సీఎంచేసిన నీచమైన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపు మేరకు గురువారం పట్టణంలోని ఐబీ నుంచి బస్ స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్ స్టాండ్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం, స్థానం ఉందన్న కనీస సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతావంటూ, ఆడబిడ్డలను నమ్ముకుంటే ముంచుతారంటూ, జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ సీఎం అసెంబ్లీ సాక్షిగా తన స్థాయి మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళ అధ్యక్షురాలు చెరుపల్లి జయలక్ష్మి, భారతమ్మ పాల్గొన్నారు.



మిర్యాలగూడ



నకిరేకల్

చండూరు : బీఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిల పైన ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం చండూరు చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు కొత్తపాటి సతీష్ మాట్లాడుతూ సీఎం అసెంబ్లీ సాక్షిగా తన స్థాయి మరిచి చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, కౌన్సిలర్ తోకల చంద్రకళ - వెంకన్న , కౌన్సిలర్ కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్,గుంటి వెంకటేశం, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు పెద్దగోని వెంకన్న, మండల అధికారి ప్రతినిధి బొడ్డు సతీష్ గౌడ్, సిరంశెట్టి శ్రీధర్ బాబు, చండూరు మున్సిపాలిటీ వార్డు అధ్యక్షులు ఇరిగి రామకృష్ణ,పున్న సైదులు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : మహిళ శాసనసభ్యులపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం ఎన్జీ కళాశాల కూడలి వద్ద నల్ల బ్యాడ్జితో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మంత్రులు తెలుగు మహిళల కు, ఎమ్మెల్యేలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి, మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, కనగల్ మాజీ ఎంపీపీ కరీం పాషా, సింగం రామ్మోహన్, కంచనపల్లి రవీందర్రావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, నల్గొండ, కనగల్ మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి, అయిత గోని యాదయ్య, కౌన్సిలర్ మారగొని గణేష్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు కొండూరు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలను కించపరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలు బేషరతుగా మహిళలకు క్షమాపణలు చెప్పాలని నకిరేకల్ మాజీ జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి, రామన్నపేట మాజీ ఎంపీపీ కన్నబోయిన జ్యోతి డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కించపరచడాన్ని నిరసిస్తూ గురువారం స్థానిక మెయిన్ సెంటర్ లో ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, కేతపల్లి మండల పార్టీ అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి, నాయకులు నడికుడి వెంకటేశ్వర్లు, రాచకొండ వెంకన్న గౌడ్, చౌగోని శంకర్, దైదపరమేష్ , యూసఫ్ మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పాండయ్య

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్



ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా దార పాండయ్య భాధ్యతలు స్వీకరించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ విద్య వ్యవస్థలో భారీగా బదిలీలు చేపట్టింది. అందులో భాగంగా నాగార్జునసాగర్ (విజయపురి నార్త్)జూనియర్ కళాశాల నుంచి బదిలీ పై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న యం సి రాకేంద్ కుమార్ బదిలీ పై నల్గొండ కేపీఎం కళాశాలకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గునగంటి వెంకటేశ్వర్లు, వి దశరధ, బల్లెం లక్ష్మయ్య, పొన్నోజు అశోక్, ఎల్ నాగార్జున, ప్రసాద్ కుమార్, పవన్ కుమార్, మమత, సరిత, మరియమ్మ, వెంకటయ్య, ఉపేంద్రాచారీ ఉన్నారు. రికార్డు అసిస్టెంట్ గం డమళ్ళ చంద్రకాంత్ సబా ర్డినేట్ రాములు కళాశాల లో జాయిన్ అయ్యారు. వారికి విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు.

ఆలయ పూజారి మృతి

నవతెలంగాణ-మఠంపల్లి



మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ ఆలయంలో పూజారిగా పనిచేస్తున్న పరాశరం లక్ష్మీనరసింహమూర్తి గురువారం మృతి చెందారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, చెన్నూరు విజయకుమార్, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్‌లు పూజారి మృతి పట్ల సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా పూజారుగా పనిచేస్తూ దేవాలయ అభివృద్ధిలోనూ ఎంతో సహకారం అందించారని వారి మరణం దేవాలయానికి తీరనిలోటన్నారు.

కాచం కృష్ణమూర్తి ఆశయ స్ఫూర్తితో పోరాడాలి:వ్యకాస

నవతెలంగాణ-సూర్యాపేట



తెలంగాణ సాయుధ పోరాట సమర యోధుడు కాచం కృష్ణమూర్తి ఆశయ సాధనకోసం పోరాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి రాములు, మట్టి పల్లి సైదులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో కాచం కృష్ణమూర్తి 18 వ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. నాడు తెలంగాణ ప్రాంతంలో జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పీడిత ప్రజల ప్రియతమైతే పుచ్చలపల్లి సుందరయ్య తో పని చేశారని అన్నారు. భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసంజరిగిన వీర తెలంగాణ విప్లవ సాయుధ పోరాటంలో చురుకైన పాత్ర నిర్వహించారని కొనియాడారు.నాటి పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచన ఘనత ఆయనకే దక్కిందన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడిగా కృష్ణమూర్తి పేద ప్రజల కోసం, వ్యవసాయ కూలీల కోసం కూలి పెంచాలని,భూమి పంచాలని ప్రతి వ్యవసాయ కూలీకి కూడు, నీడ, గుడ్డ,విద్య, వైద్యం అందుబాటులో ఉండాలని అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దున్నేవాడికే భూమి కావాలని మిగులు సీలింగు భూములు పంచే విధంగా, కౌలుదారులకు రక్షిత కౌలుదారు చట్టం, ఇనాం భూములలో పూర్తి హక్కులు కలిగే విధంగా అనేక పోరాటాలు నిర్వహించి చట్టాలను సాధించి పోరాటాల్లో అగ్రభాగాన నిలిచిన పోరాటయోధుడు కాచం కృష్ణమూర్తి అని కొనియాడారు..ఈ కార్యక్రమంలో వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం, జిల్లా ఆఫీస్ బేరర్స్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సోమపంగా జానయ్య, పోసనబోయిన హుస్సేన్, కడెం కుమార్, గుంజ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి, వనం సోమయ్య, గుండు సైదయ్య,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ జిల్లపల్లి నరసింహారావు, సీఐటీయూ జిల్లా నాయకులు శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా నాయకులు చిన్నపంగా నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : సాయుధ తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ కాసం కృష్ణమూర్తి 18వ వర్ధంతిని తిరుమలగిరి మండల కేంద్రంలో ని చౌరస్తాలో సామాజిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాచం కృష్ణమూర్తి అలియాస్ నిర్మల కృష్ణమూర్తి సాయుధ తెలంగాణ రైతంగ పోరాటంలో నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా వీరోచితమైన పోరాటాలు నిర్వహించిన చరిత్రఉన్నదన్నారు. అదేవిధంగా ఆనాడు రాష్ట్రపతి అవార్డు గ్రహీత కృష్ణమూర్తికి దక్కటం చాలా గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, పట్టాపురం యాదగిరి, మొలకపురి పుల్లయ్య, నలుగురి రమేష్, జేరిపోతుల యాదగిరి, పోరెల్ల లక్ష్మయ్య కొండ స్వామి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని తెలంగాణ శిల్పకళ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమయ్య గౌడ్ కోరారు. గురువారం స్థానికంగా జరిగిన తెలంగాణ శిల్పకళ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం లాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. అనంతరం స్థానికంగా సంఘం గౌరవ అధ్యక్షులు తమ్మిశెట్టి రాములు ఇంటి వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన దిమ్మెను సంఘం పట్టణ కోశాధికారి కంచుపాటి రాంబాబు చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లపు రామకృష్ణ, పిల్లలమర్రి వెంకన్న, చల్ల జయ కృష్ణ, షేక్ ముస్తఫా, ఉప్పతల నరేష్, గోవిందు, సాయి, అంజయ్య ,వీరస్వామి, పద్మ, నాగేశ్వరరావు, సైదులు ,నరేష్, వెంకటేశ్వర్లు, సీతారాములు, సైదులు పాల్గొన్నారు.

శివగంగా లిఫ్ట్ రహదారి పనులను పూర్తి చేయాలి

నవతెలంగాణ-చింతలపాలెం



శివ గంగా లిఫ్ట్ రహదారి పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారిని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివగంగా లిఫ్ట్‌కు సంబంధించిన మెటల్ రోడ్డు విషయంలో రైతులకు తలెత్తిన సమస్యల గురించి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులతో చర్చించి రహదారి మెటల్ రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కా ర్యక్రమంలో లిఫ్ట్ చేర్మెన్ గుడిస వెంకటరెడ్డి, కర్నాటి సంజీవరెడ్డి, చాగంరెడ్డి కోటిరెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సురేందర్, బాధిత రైతులు, పాల్గొన్నారు.

కలకోవలో అమరవీరుల స్మారక సభ

నవతెలంగాణ-మునగాల



మండల పరిధిలోని కలకోవ గ్రామంలో గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అమరవీరుల స్మారక సభను నాయకులు అనంతు గురవయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ సీపీఐ(ఎం)లో సభ్యులుగా కొన సాగుతూ అకాల మరణం పొందిన వారిని స్మరించు కుంటూ వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం గ్రామంలో అమరవీరుల స్మారక సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మునగాల పరగణా తొలి అమరుడు సీమ గురవయ్య అని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు ఎంతోమంది పేద ప్రజల పక్షాన ఎర్రజెండా నాయకత్వాన అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. సీపీఐ(ఎం) పురోభివృద్ధికి పాటుపడుతూ ఎర్రజెండాను అజేయంగా నిలబెట్టారని అన్నారు. అలాంటి వారిని స్మరించుకోవడం ఎర్రజెండా యొక్క గొప్పత నమన్నారు. అంతకు ముందు అమరవీరుల స్థూపా లకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, వీరబోయిన వెంకన్న, పార్టీ సీనియర్ నాయకులు గోగిరెడ్డి వెంకట్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు మండవ వెంకటాద్రి, వెంకట కోటమ్మ, సుంకర పిచ్చయ్య, శాఖ కార్యద ర్శులు వెంకన్న, ధర్మరాజు, లింగయ్య పాల్గొన్నారు.

మహిళలను కించపరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం మనుగడ సాగించలేదు

- అసెంబ్లీ సాక్షిగా బేషరతుగా మహిళలకు క్షమాపణ చెప్పాలి
- మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ

నవతెలంగాణ-సూర్యాపేట



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలను కించపరిచిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలు బేషరతుగా మహిళలకు క్షమాపణలు చెప్పాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలు మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కించపరచడాన్ని నిరసిస్తూ గురువారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ప్రతిష్టను కాపాడాల్సిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మా వెనుక ఉన్న మహిళలేనీ వెనకాల ఉన్నారని వారిని నమ్మితే జూబ్లీహిల్స్ బస్టాండ్‌లో అడుకోవాలని అనడం సరికాదన్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సబితా ఇంద్రారెడ్డిని అవమానపరచడంతో తెలంగాణ మహిళ లోకం పై ముఖ్యమంత్రికి ఉన్న వివక్ష బయట పడిందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పటికీ అసెంబ్లీలో ఏ ఒక్క మహిళా నాయకురాలి పై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీనే తెలంగాణ బలిదేవత అన్న చరిత్ర రేవంత్ రెడ్డిది అన్నారు. మహిళలను కించపరచడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై మహిళల్లో తీవ్ర వ్యతిరేకత వస్తుందని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో మహిళలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వార్డు మహిళ కౌన్సిలర్లు ఆకుల కవిత లవకుశ, నిమ్మల స్రవంతి శ్రీనివాస్, కో ఆప్షన్ నెంబర్ బత్తుల ఝాన్సీ రమేష్, బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు మాణిక్యము, అంజమ్మ, సల్మా, కరుణ శ్రీ, మల్లేశ్వరి, మహిళా అధ్యక్షురాలు, మహిళ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : శాసనసభలో మహిళా ఎమ్మెల్యేలను అవమానపరిచినట్లు మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మహిళా ఎమ్మెల్యేలతో పాటు మహిళా సమాజానికి క్షమాపణ చెప్పాలని కోరుతూయ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద సూర్యాపేట జనగాం జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ తిరుమలగిరి, నాగారం మండల శాఖ అధ్యక్షుల సంకేపల్లి రఘునందన్ రెడ్డి, కల్లెట్లపల్లి ఉప్పలయ్య నాగారం మాజీ ఎంపీపీ కురం మని వెంకన్న మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ నాడు లేనివిధంగా ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ప్రజాస్వామ్యం లో మహిళలను గౌరవించే శాసనసభలో తోటి మహిళా సభ్యులను కించపరిచి వారిని అవమానపరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండగాని అంబయ్య గౌడ్ యానాల రాంరెడ్డి, బాలమల్లు కందుకూరి బాబు ,ఫతేపురం త్రిశూల్ మోడేపు వీరన్న సురేందర్ ఎండి శకీల్ ,శ్రీనివాస్ పనికెర యాదగిరి అడ్డబొట్టు చారి తదితరులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మను అడ్డుకున్న పోలీసులు

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు లోభాగంగా గురువారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో మండల సీఎం దిష్టిబొమ్మను దగ్గర చేయడాన్ని నాగారం సిఐ రఘువీర్ రెడ్డి ఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు బీఆర్ఎస్ కార్యకర్తల కు స్వల్ప తోపులాట జరిగింది.

కోదాడరూరల్: పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్‌లో మాజీ ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ సీనియర్ మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిల పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం, స్థానం ఉందన్న కనీస సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతావంటూ, ఆడబిడ్డలను నమ్ముకుంటే ముం చుతారంటూ.. జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా తన స్థాయి మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని అమె అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా నాయకురాలు పిట్టల భాగ్యమ్మ, మాజీ పీఎసిఎస్ చైర్మెన్ ముత్తవరపు రమేష్, మాజీ ఎంపిటిసి గంట శ్రీనివాస్, నాయకులు విష్ణువర్ధన్ రావు, పాపారావు, యువత అధ్యక్షులు వెంకట్ రెడ్డి, సుంకర అభిదర్ నాయుడు, బిఆర్ఎస్ నాయకులు కాసాని మల్లయ్య గౌడ్, చలిగంటి వెంకట్, గోపి, రాహుల్, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతలపాలెం: మహిళను అవమానపరుస్తూ.. సీఎం చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మోర్తాల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు నిరసన తెలిపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ మై బల్లి, ఉప్పలపాటి నరేష్, ఎర్రం శంభిరెడ్డి, లక్ష్మారెడ్డి, ఎరబోలు అంకిరెడ్డి, చింతరాల సైదులు, పీకల నాయక్ తండ శివ, షేక్ రియాజ్, మై బల్లి, మస్తాన్, లతీసాబ్, దొంగల సైదులు, చింతిర్యాల శ్రీను, చెడపంగు అబ్రహం, శానంపూడి వీరారెడ్డి, గోపాల్ దాస్, సైదులు, తదితరులు, పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు,వీధి కుక్కల పట్ల జాగ్రత్తలపై అవగాహన

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



సీజనల్ వ్యాధులు, వీధి కుక్కల పట్ల జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సి.హెచ్. శివప్రసాద్ అన్నారు.సూర్యాపేట మండల పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వి.వై సామాజిక సేవా సంస్థ వారు పూరపాలక సంఘం సూర్యాపేట వారి సహకారంతో విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, వీధి కుక్కల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో వాతావరణంలో వచ్చే మార్పుల కారణంగా వర్షాకాలంలో కీటకాలు వృద్ధి చెంది మలేరియా టైఫాయిడ్, చికెన్ గున్యా ,డెంగ్యూ లాంటి వ్యాధులు దోమల వల్ల వ్యాప్తి చెందుతుంటాయన్నారు. కలుషితమైన నీరు, మురుగునీరు పేరుకుపోయి కలరా వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయాన్నారు. ప్రతి ఒక్కరూ మన చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ... ఈ మధ్యకాలంలో వీధి కుక్కలు చిన్న పిల్లలపై, ఒంటరిగా ఉన్న వ్యక్తులపై విచ్చలవిడిగా దాడులు చేస్తూ గాయపర్చు తున్నాయన్నారు. చిన్నపిల్లలు ఒంటరిగా బయటకి వెళ్ళకూడదన్నారు. విద్యార్థులు వీధి కుక్కల జోలికి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వంగాల రవీందర్,వీరబాబు, కిషోర్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగిందన్నారు.

'ఇరిగేషన్ మంత్రిగా ఉత్తమ్ రైతుల అదృష్టం'

నవతెలంగాణ కోదాడరూరల్



ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ మినిస్టర్‌గా ఉండటం నాగార్జునసాగర్ ఆయకట్టు రైతులు చేసుకున్న అదృష్టం అని మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. గురువారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాగర్ ఎడమ కాలువ నీటి విడుదల గురించి సంతోషం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. శుక్రవారం సాగర్ ఎడమ కాలువకు రైతుల పంట పొలాల కొరకు నీటిని తెలంగాణ ప్రభుత్వం విడుదల చేయనుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిగా నిండనప్పటికీ రైతుల ప్రయోజనం కొరకు నీటిపారుదలశాఖ మాత్యులు సాహసోపేత నిర్ణయం తీసుకొని నీటిని విడుదల చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్క రైతు తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తంకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియ జేయాలని పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో సాదినేని అప్పారావు, చందు నాగేశ్వరరావు, ఒంటిపులి శ్రీనివాస్, పారా వెంకటేశ్వరరావు, నెమ్మది దేవమని, రాయల కృష్ణారావు, భాస్కరరావు, రాము, వేమూరి విద్యాసాగర్ రావు పాల్గొన్నారు.

కార్పెంటర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని కార్పెంటర్లు లింగగిరి రోడ్డు నందుగల వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో సమావేశం నిర్వహించారు అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది కమిటీ అధ్యక్షులుగా గోదూరి బ్రహ్మాచారి వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దోజు సూర్య నారాయణ చారి దేసుజు ఉపేంద్ర చారి ప్రధాన కార్యదర్శిగా పాలు వీరాచారి సహాయ కార్యదర్శిగా శ్రీపాద నరసింహ చారి చింతూజు శివ సురోజు శ్రావణ్ చికాకుల హరీష్ రాగి రాజశేఖర్ మోత్కూరు సంపత్ ప్రచార కార్యదర్శిగా జంగగిరి రుద్ర దుర్గ రుద్రోజు శ్రీనివాస చారి చల్లాల శ్రీనివాసాచారి ఎందుకయ్యారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాళ్లూరి హనుమాచారి శ్రీపాద రంగయ్య శ్రీనివాసచారి నరసింహ చారి చామర్తి నాగాచారి బ్రహ్మాచారి వెంకట్ నారాయణ ఏ శ్రీనివాసచారి బి శంకర్ కే బ్రహ్మాచారి రాపర్తి నరసింహారావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-మునగాల



శాంతియుతంగా నిరసన తెలిపేందుకు హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్దగల ధర్నాచౌక్ వద్దకు వెళ్ళుతున్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులను గురువారం పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు బదిలీలు ప్రమోషన్ ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో పాత జోన్ల ప్రకారం నియామకాలు జరగడం వల్ల ఉపాధ్యాయులు చెల్లాచెదురుగా సుదూర ప్రాంతాలకు నియమిం చబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు కాసాని నాగేశ్వరావు, పూ సపాటి సైదులు, వేముల అంబేడ్కర్, షేక్‌పీర్ సాహెబ్, ఆర్వీఆర్, ప్ర సాదరావు, జమీల బేగం, ప్రసన్న కుమారి, రమణ కుమారి పాల్గొన్నారు.

'రాజకీయ కక్ష సాధింపు కోసమే అద్దె వాహనాలు తొలగింపు'

నవతెలంగాణ-తుంగతుర్తి

రాజకీయ కక్ష సాధింపు కోసమే ప్రభుత్వ ఆసుపత్రిలో కొన్నేండ్ల నుండి నడుస్తున్న ఆర్‌బీఎస్‌కే అద్దె వాహనం తొలగించడం అన్యాయమని ఆర్‌బీఎస్‌కే డ్రైవర్ కం ఓనర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ అన్నారు. గురువారం స్థానికంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆసుపత్రిలో అద్దె వాహనం నడుపుటకు ప్రభుత్వ ఒప్పందం గడువు ఉన్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే ఒత్తిడితో రాజకీయ కక్ష సాధింపు కోసమే అద్దె వాహనాన్ని అధికారులు తొలగించడం అన్యాయమన్నారు.రాష్ట్రంలో ఆర్‌బీఎస్‌కే వెహికల్స్ దాదాపు 300 వెహికల్స్ నడుస్తుండగా కేవలం తుంగతుర్తి నియోజకవర్గం ఉన్న రెండు వెహికల్స్ తో పాటు సూర్యాపేటలో ఒక వెహికల్ స్థానిక ఎమ్మెల్యే తొలగించడం ఎంతవరకు సమంజమని ప్రశ్నించారు.కోవిడ్ 19 లో వ్యాక్సిన్ డయాలసిస్ పేషెంట్ మెడికల్ కిడ్స్ లాంటివి ఎన్నో కార్యక్రమాలు తమ వాహనాల ద్వారా తాము ఎంతో కృషి చేశామని అన్నారు.తమ అద్దె వాహనాలకు తక్కువ పేమెంట్ ఇచ్చిన కోవిడ్ సందర్భంలో డ్రైవర్ దొరకకున్నా ఎక్కువ జీతం ఇచ్చి వెహికల్స్ నడిపించామని తెలిపారు. వాహనాలను తొలగించడంతో ఈఎంఐలు చెల్లించాల్సి వస్తుందని అన్నారు.ఎన్నికలప్పుడే పార్టీలను చూడాలి తప్ప గెలిచిన తర్వాత ప్రజలందరూ సమానంగా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేదే అని అన్నారు.

నాసిరకంగా ఎన్ఎస్‌పీ కాలువ లైనింగ్

నవతెలంగాణ-చింతలపాలెం



ఎన్ఎస్‌పీ కాలువ లైనింగ్ పనులు నాసిరకంగా జరుగుతున్నాయని ప్రజా కళాకారుడు బాదె నరసయ్య, ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు సోమగాని నరేందర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ చింతిర్యాల మేజర్ కాలువ పరిధిలో పీక్లా నాయక్ తండా దగ్గర జరుగుతున్న ఎన్ఎస్‌పీ కాలువ లైనింగ్ పనులు అత్యంత నాసిరకంగా జరుగుతున్నాయని, నీటి పారుదుల శాఖ అధికారుల సమక్షంలో జరగాల్సిన పనులు, ప్రైవేటు వ్యక్తుల ఆధ్వర్యంలో జరు గుతున్నాయనీ, నాణ్యతతో జరగాల్సిన పనులు నాసిరకంగా జరుగుతున్నాయనీ, కాలువ అడుగుభాగం సమానంగా చేయకుండా ఎగుడు దిగుడుగా చేస్తున్నారనీ, కొన్నిచోట్ల ప్యాచులు ప్యాచులుగా పనిచేయకుండా వదిలేశారనీ, రెండు మూడు చోట్ల కాలువ లైనింగ్ పనులు పెచ్చులు పెచ్చులుగా ఊడిపోయే పరిస్థితి ఉందనీ, కాలువ కట్ట మట్టి పనులు కూడా సక్రమంగా చేయట్లేదని అన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువకు రేపు నీటిని విడుదల చేస్తే రెండు మూడు రోజుల్లో ఈ కాలువకు నీళ్లు వచ్చే పరిస్థితి ఉందని ఇప్పటికైనా క్వాలిటీ కంట్రోల్ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు మేల్కొని తక్షణమే నాణ్యతను పరిశీలించాలని, లేకపోతే ఇప్పటికే జరిగిన లైనింగ్ పనులు కొట్టుకుపోయి రైతుల పొలాలకు నీళ్లు అందక పంట నష్టపోయే దుస్థితి, ప్రజాధనం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందన్నారు. వీరి వెంట స్థానిక వ్యక్తి సైదా నాయక్, ఉన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలి

- రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ అమర్ సింగ్

నవతెలంగాణ-హుజూర్‌నగర్ రూరల్



సీజనల్ వ్యాధుల ముప్పు పొంచి ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాష్ట్ర మలేరియా అడిషనల్ డైరెక్టర్ అమర్ సింగ్ సూచించారు. గురువారం లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరియు లక్కవరం గ్రామాలను ఆయన సందర్శించారు. లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో డెంగ్యూ నియంత్రణకు సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రజలకు డ్రైడే గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ప్రజలు ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా జాగ్రత్త వహించాలని, కూలర్లు, టైర్లు తొట్లలో ఓవర్‌హెడ్ ట్యాంకుల్లో దోమలు వృద్ధి చెందుతాయని తప్పనిసరిగా వాటిపై మూతలను అమర్చాలని, ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించి దోమల వ్యాప్తిని అరికట్టవచ్చునని అన్నారు. ప్రజలు దోమతెరలు వాడటం శరీరాన్ని పూర్తిగా కప్పే విధంగా దుస్తులు ధరించడం, ఓడోమస్, జెట్ కాయల్స్ వాడడం వలన దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ కోటాచలం, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాజియా, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత, ఏఎం అధికారులు, శ్రీనివాసరాజు, రామకృష్ణ, సూరి, సిహెచ్‌ఓ పద్మ, పిహెచ్ఎన్ నూర్జహాన్ బేగం, సూపర్ వైజర్, పద్మ, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి, శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

నవతెలంగాణ-మఠంపల్లి





తెలంగాణ గిరిజన సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా మలోత్ బాలునాయక్, భూక్యా పాండు నాయక్‌లను ఏకగ్రీవ ఎన్నుకున్నారు. జులై 31న మండల కేంద్రంలో జరిగిన జిల్లా సదస్సులో వీరితో పాటు ఉపాధ్యక్షులుగా బానోతు రాజు నాయక్, సహ కార్యదర్శిగా బానోతు వెంకటేశ్వర్లునాయక్, సభ్యులుగా తేజావత్ స్వామి నాయక్, గుగులోతు కృష్ణ నాయక్, లక్ష్మణ్ నాయక్, రాజేందర్ నాయక్ మరో ఆరుగురు కమటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఎస్సైగా సురేష్ బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి పట్టణ నూతన ఎస్సైగా వి. సురేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఇతను నార్కట్ పల్లి నుండి తిరుమలగిరికి బదిలి పై వచ్చారు. తిరుమలగిరిలో పనిచేసిన ఎస్సై సత్యనా రాయణ గౌడ్ సూర్యాపేట వి ఆర్ కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన సురేష్ మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంతోపాటు మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని అలాగే ప్రజలు ప్రజాప్రతినిధులు యువకులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తమకు సహకరించాలని కోరారు. మండలంలో శాంతి బధ్రతలకు విఘాతం కలిగిస్తే ఉరుకునే సమస్య లేదని వారికి చట్టపరమైన శిక్ష తప్పదని హెచ్చరించారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాక ఉపేందర్ ఆధ్వర్యంలో దండు మైసమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 583 మంది కళాకారులకు పిఆర్సి పెంచి 24,514 ఉన్న జీతాన్ని 31,868 రూపాయలకు పెంచి కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు..ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా. సాంస్కృతిక సారథి కళాకారులు మాగి శంకర్, వెన్నెల నాగరాజు,ఈర్ల సాయి, గడ్డం ఉదయ్,పాలకుర్తి శ్రీకాంత్,మేడిపల్లి వేణు,గజ్జి మంజుల, సిరిపంగి రాధ, నెమ్మది స్రవంతి,పోతరాజు శిరీష కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ, సాయం అందజేత



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బోయపల్లి స్వామి కుమారుడు అనారోగ్యంతో హైద్రాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండడంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించి, 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆ కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, మారేపల్లి మల్లారెడ్డి, పూస బాలకిషన్, పున్న జగన్మోహన్, జీనుకల ప్రభాకర్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, ఎర్ర శేఖర్ గౌడ్, కూనూరు సాయికుమార్ తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం



నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వేములకొండకు చెందిన దాసరి యాదగిరి ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందడంతో ఆయనతో పాటు పదోతరగతి 1988-89 సంవత్సరం చదువుకున్న మిత్రులు మృతిచెందిన మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో మృతుని కుటుంబానికి రూ.27,500 ఆర్థిక సాయం గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిట్ల గోవర్ధన్, రవీంద్రా చారి, లక్ష్మణ్ బాబు, మునుకుంట్ల నర్సింహా, కప్పల విష్ణు, గాదం లక్ష్మీనారాయణ, బోయపెల్లి శ్రీనివాస్, మంజుల, కళ, విజయలక్ష్మి అంజయ్య చారి, నిర్మీసా బేగం తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కాచం కృష్ణమూర్తి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి .జహంగీర్
- కాంచం స్ఫూర్తితో భూపోరాటాలు : కొండమడుగు నర్సింహ
- జిల్లాలో పలుచోట్ల కాచం కృష్ణమూర్తి 18వ వర్ధంతి కార్యక్రమాలు

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

కమ్యునిస్టు పార్టీ ఉద్యమ నిర్మాణంలో కీలక నేత కాచం



భువనగిరిఅర్బన్..

కృష్ణమూర్తి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో కృష్ణమూర్తి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం పేదప్రజల పక్షాన పోరాటాలు నిర్వహించడంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కమ్యునిస్టు పార్టీ ఉద్యమ నిర్మాణంలో కీలక నేతగా కృష్ణమూర్తి జీవితం ఉందన్నారు. వారి జీవితం ఆదర్శప్రాయంగా గడపడంలో, ప్రజా ఉద్యమాలు నడపడంలో చురుకైన పాత్రను పోషించారని, పార్టీ పట్ల, ప్రజల పట్ల నిబద్ధత ఉన్న నాయకుడన్నారు. కృష్ణమూర్తి జీవితం నేటితరం యువతకు ఆదర్శమని వారి జీవిత కాలంలో పార్టీ నిర్మాణం కోసం తపించిన వ్యక్తి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటి సభ్యులు దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, బోడ భాగ్య, సాజిద్, రియాజ్, వల్లబుదాసు రాంబాబు, పాల్గొన్నారు.

కాచం కృష్ణమూర్తి స్ఫూర్తితో భూపోరాటాలు: వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

భాంచన్ దొరా.. నీ కాళ్ళు మొక్కుతానన్న బక్కజిక్కిన పేదలతో బంధుకూలు పట్టించి దొరలను, జాగిరి దారులను తరిమి కొట్టి దున్నేవాడికి భూమిని పంచి వేలాది గ్రామాలను, ప్రజలను విముక్తి చేసిన నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాచం కృష్ణమూర్తి స్ఫూర్తితో భూపోరాటాలను కొనసాగిస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ తెలియజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం భువనగిరిలోని జిల్లా కార్యాలయంలో కృష్ణమూర్తి 18వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కృష్ణమూర్తి స్ఫూర్తితో యాదాద్రి భువనగిరి జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధానికి వ్యతిరేకంగా, మిగులు భూముల పంపకం కోసం, ఇండ్ల స్థలాల కోసం ప్రజలని సమీకరించి పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ



బీబీనగర్..

కార్మిక సంఘం నాయకులు కొండా అశోక్, మల్లేష్ పాల్గొన్నారు.

బీబీనగర్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కాసం కృష్ణమూర్తి అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ



రామన్నపేట..

సభ్యులు కొండమడుగు నరసింహ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాసం కృష్ణమూర్తి 18వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పేదల పట్ల భూస్వాములు సాగిస్తున్న దౌర్జన్యాలపై తిరగబడిన నాయకుడు అన్నారు. నాటి నుంచి అమరుడు అయ్యేవరకు వరకు నమ్ముకున్న సిద్ధాంతాన్ని వీడని వ్యక్తిగా ఉంటూ గ్రామాలలో ప్రజలను చైతన్య పరచడం, అడవుల్లో దళాలను నడపడం, భూ పోరాటం నిర్వహించడం లాంటివి చేసేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు బండారు శ్రీరాములు, గోలనుకొండ బాలరాజు ,ముదురుగాళ విష్ణు, పబ్బతి యాదగిరి, కుమ్మరి రాజు ,కట్ట సమ్మయ్య, రమేష్, వెంకటేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: పోచంపల్లి పట్టణ కేంద్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి 18 వర్ధంతిని సీపీఐ(ఎం) ఆఫీసులో నిర్వహించారు. అనంతరం సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు మాట్లాడారు. కాసం కృష్ణమూర్తి బాల్యం నుంచి పోరుబాటను ఎంచుకున్న ఆయన ఎన్నడూ వెనుదిరిగి తిరిగి చూడలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు పట్టణ కమిటీ సభ్యులు దుబ్బాక జగన్ బుగ్గ లక్ష్మయ్య నాయకులు వడ్డేపల్లి యాదగిరి ఎలగందుల రాజయ్య యాదగిరి పాల్గొన్నారు.

మోత్కూర్ : కాచం కృష్ణమూర్తి వర్ధంతి సందర్భంగా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి కాచం చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. ఫ్యూడల్ వ్యవస్థ, బానిస వ్యవస్థకు వ్యతిరేకంగా, భూస్వాములు, దేశ్ ముఖుల పెత్తందారి తనానికి వ్యతిరేకంగా కాచం కృష్ణమూర్తి గ్రామాలలో ప్రజల్ని చైతన్యపరిచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో రాచకొండ రాములమ్మ మెతుకు అంజయ్య కందుకూరి నరసింహ, సావిత్రమ్మ శోభ, మంగమ్మ నాగమ్మ, బొల్లు రంగమ్మ తదితరులు ఉన్నారు.

రామన్నపేట: సాయుధ సమరం చేసిన గొప్ప వీరుడు కాచం కృష్ణమూర్తి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జల్లెల పెంటయ్య అన్నారు. కాచం కృష్ణమూర్తి 18వ వర్ధంతిని స్థానిక కాచం కృష్ణమూర్తి, జగన్నాథం భవన్‌లో సంగం మండల కమిటి ఆధ్వర్యంలో నిర్వహించి మాట్లాడారు. కృష్ణమూర్తి పోరాట స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) పార్టీ పట్టణ కార్యదర్శి గాదె నరేందర్, మండల నాయకులు కల్లూరి నగేష్, గొరిగె సోములు, ఎర్ర రవిందర్, వేముల మల్లేషం, మునికుంట్ల లెనిన్, తరిగొప్పుల వెంకట్ రెడ్డి, రాసాల రమేష్,



ఆలేరుటౌన్..

పొట్లచెర్వు నాగయ్య, గొరిగె ఆదిమల్లయ్య, మల్లేష్, బుడ్డ ప్రసాద్, నాగరాజు, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

సంస్థనారాయణపురం : పెత్తందారితనానికి వ్యతిరేకంగా పేదలను చైతన్య పరుస్తూ కాచం కృష్ణమూర్తి భూ పోరాటం నిర్వహించారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జి శ్రీనివాసచారి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో కృష్ణమూర్తి వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలకు పెట్టుబడిదారుల మీద ఉన్న ప్రేమ పేదల లేదన్నారు. అందుకని కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ పేదలకు వచ్చిన హామీలపై లేదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు చింతకాయల నరసింహ, మంత్రం చదువుతూ పిట్ట రాములు,గాజుల అంజయ్య,సిఐటియు మండల కన్వీనర్ రాచకొండ కృష్ణ, చిలువేరు గాలయ్య, జగన్, బొంగు ముఖేష్ పాల్గొన్నారు.

వలిగొండ: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు కాచం కృష్ణమూర్తి గారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయం వద్ద కాచం కృష్ణమూర్తి 18వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి మాట్లాడారు. కృష్ణమూర్తి యొక్క స్ఫూర్తిని ఆదర్శాన్ని ముందుకు తీసుకుపోయే విధంగా పనిచేయడమే ఆయనకు మనమిచ్చే ఘననివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, నాయకులు కొండూరు సత్తయ్య, వేముల లక్ష్మయ్య, ఉంద్రాటి పాపయ్య, నరసింహ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: సీపీఐ(ఎం) జాతీయ నాయకులు హరికిషన్ సింగ్ సుజిత్, స్థానిక జిల్లా నాయకులు కాచం కృష్ణమూర్తి ప్రజా ఉద్యమాలకు దిక్సూచి అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో గురువారం పార్టీ ఆధ్వర్యంలో హరికిషన్ సింగ్ సూర్జీత్, కాచం కృష్ణ మూర్తిల వర్ధంతి సందర్భంగా చిత్ర పటాలకు నివాళులు అర్పించి మాట్లాడారు. అమరుల పోరాట స్ఫూర్తితో సమాజంలో దోపిడీకి గురవుతున్న అణగారిన వర్గాల కొరకు, దోపిడి రహిత సమాజ నిర్మాణం కోసం సీపీఎం శ్రేణులు ,అభిమానులు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సూదగాని సత్యరాజయ్య సింగిల్ విండో మాజీ చైర్మన్ మొరిగాడి చంద్ర శేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జూకంటి పౌలు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు నల్ల మాస తుల సయ్య పిక్క గణేష్, బొమ్మ కంటి లక్ష్మి నారాయణ, గనగాని మల్లేష్ ,వాలి, గ్యార భాస్కర్, రాచ మల్ల సిద్దులు, దండు ఐలయ్య పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



మండలంలోని యాదగిరిపల్లిలో గురువారం మోతె రాములు అనారోగ్యంతో మృతిచెందగా అతడి పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ కౌన్సిలర్ ముకర్ల మల్లేష్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ :ఆలేర్ పట్టణంలోని మహాలక్ష్మి రైస్ మిల్ కాలనీ, 7వ వార్డులో ఇటీవల విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందిన ముక్క రాజు కుటుంబానికి ఆర్థికంగా ఆదుకునేందుకు తగిన విధంగా నష్టపరిహారం ఇప్పిస్తానని, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు పట్టణంలో గురువారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఎ ఎజాస్, బీజాని బస్వరాజ్, నిలం



వెంకటస్వామి, కల్వకుంట్ల లోకేష్, జూకంటి సంపత్, కాసుల భాస్కర్, రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే.. ఆలేరు పురపాలక సంఘం సాయిగూడెంలో పలు కుటుంబాలను బీర్ల ఐలయ్య సాయిగూడెం గ్రామంలో బీమాగాని జంగమ్మ గుండెపోటుతో మరణించగా మృతదేహానికి నివాళులర్పించారు. వారికి ఆర్థిక సాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన సాయి మల్లయ్య అనారోగ్యంతో ఉండగా కుటుంబాన్ని పరామర్శించారు. చింతకాయల యాదగిరి అనారోగ్యంతోమృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.

తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-బొమ్మలరామారం

తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని అంగన్వాడీ సూపర్వైజర్ అన్వరున్నిస బేగమ్ అన్నారు. గురువారం తల్లి పాల వారోత్సవాలలో భాగంగా మండలంలోని చీకటిమామిడి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల గురించి అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించి మాట్లాడారు. ముర్రుపాలు బిడ్డ వ్యాధినిరోధక శక్తి పెరుగుదలకు దోహదపడుతుందని ఆమె తెలిపారు. ఆరునెలల వరకు తల్లిపాలనే ఆహారంగా ఇస్తే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు స్వప్న, ఉమారాణి, నీల,శకుంతల,ఆశ వర్కర్ గీత పాల్గొన్నారు.

నిర్లక్ష్యానికి నిలువుటద్దం హరితహారం

నవతెలంగాణ-ఆలేరుటౌను

కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటుతుండగా, ఆలేరు మండలంలోని కందిగడ్డ తాండ గ్రామ సమీపంలో హరితహారంలో భాగంగా పెంచాల్సిన వివిధ రకాల మొక్కలు డంపింగ్ యార్డ్ దగ్గర నిర్లక్ష్యంగా పడేసిన పరిస్థితి నెలకొంది. నర్సరీ చెట్లు దానిమా, జామ చెట్లు, నిమ్మ చెట్లు, నాణ్యత గల మొక్కలు డంపింగ్‌యార్డ్‌లో నిర్లక్ష్యంగా పడేశారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటిపౌల్, మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ గురువారం విలేకరులకు తెలిపారు. హరితహారంలో పెంచాల్సిన మొక్కలను నిర్లక్ష్యంగా పడేసిన వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం



- మోత్కుపల్లి నవీన్ కుమార్

నవతెలంగాణ-రాజాపేట

30 ఏళ్ల ఉద్యమానికి సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పుకు అభినందనీయమని జ్ఞాన ప్రచార సభ వ్యవస్థాపక సభ్యులు నవీన్ కుమార్ పేర్కొన్నారు. మాదిగల చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ 30 సంవత్సరాల పోరాటానికి ఈరోజు భారతదేశ అత్యున్నత న్యాయస్థానము ఇచ్చిన తీర్పు ఎస్సీ ఎస్టీలలో వర్గీకరణ సమర్థనీయం అని తీర్పునివ్వడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ విషయం అని తెలిపారు. ఈ తీర్పు అంబేద్కర్ ఆశయాలకు రాజ్యాంగ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ నాయకులు దుబ్బాసి శీను, కనకుంట్ల రమేష్, బాలస్వామి, భాస్కర్, బిక్షపతి, ఐలయ్య, శివ పాల్గొన్నారు.

'ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పాలి'



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిలకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని కోరుతూ, మండల కేంద్రంలో గురువారం హైదరాబాద్, వరంగల్ జాతీయ రహదారిపై బస్టాండ్ చౌరస్తా వద్ద, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, కౌన్సిలర్ బేతి రాములు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చింత కింది చంద్రకళ, అరుణ, కుత్తటి అంజన్, జుకంటి ఉప్పలయ్య, జెల్లీ నర్సింహులు, కొలుపుల హరినాథ్, దయ్యాల సంపత్, కెసిఆర్, ఎండీ ఫయాజ్, టీంకు, జింకల భరత్, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మహిళా ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డిని కించపరిచే విధంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ.. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయబోయే క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు మల్లం అనిత, మున్సిపల్ మహిళ అధ్యక్షురాలు కట్ట ఇంద్రజ్యోతి, మాజీవైస్ ఎంపీపీ బశిపాక లక్ష్మి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్ మెట్టు జానమ్మ, పురుగుల మల్లయ్య, మెరుగు యాదగిరి మొరిగాల శీను పాల్గొన్నారు.

రాజపేట: అసెంబ్లీలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలను అవమాన పరుస్తూ చేసిన వ్యాఖ్యల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తూ గురువారం రాజపేట మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పార్టీ మండల అధ్యక్షులు షర్బు తిరుమలేష్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం



చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, రఘునాథపురం గ్రామం మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్, అంకతి సుదర్శన్, పుల్లయ్య, ఆలేరు నియోజకవర్గ టిఆర్ఎస్వి అధ్యక్షులు మోత్కుపల్లి బాలకృష్ణ, రామచంద్రారెడ్డి, రాజపేట మండల సోషల్ మీడియా కన్వీనర్ సురేష్ తదితరులున్నారు.

సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలి

- 10వ రోజూ కొనసాగిన ధర్నా

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్‌లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేస్తూ న్యాయవాదులు చేస్తున్న ధర్నా గురువారం పదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. అశాస్త్రీయమైన జీఓ 50ని రద్దుచేయాలని పది రోజులుగా శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కార దిశగా కృషిచేయాలని కోరారు. అన్ని రకాలుగా సౌకర్యాలు ఉన్న చౌటుప్పల్‌లో కాదని రామన్నపేటలో ఏర్పాటుచేయడం వల్ల కక్షిదారులు అన్ని రకాలుగా ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేశ్, సహాయకార్యదర్శి జెల్ల రమేశ్, కోశాధికారి పి.మహిపాల్‌రెడ్డి, ఎగ్జిక్యూటీవ్ మెంబర్ అల్లి స్వాతి, జక్కర్తి శేఖర్, సీనియర్



న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, తడక మోహన్, ఎస్ఆర్.బిక్షపతి, వాకిటి నర్సింహారెడ్డి, పి.బిక్షమయ్య, కానుగు వెంకటయ్య, పాల పరమేశ్, బడుగు శ్రీకాంత్, ఎమ్‌డి.ఖయ్యుమ్ పాషా, రవీందర్, శ్రీశైలం, సత్యనారాయణ, అవ్వారు చైతన్య జ్యోతి, భరత్ పాల్గొన్నారు.

30 పడకల ఆస్పత్రిగా ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేయాలని, పోస్ట్ మార్టం కేంద్రంను ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మోత్కూరులో ఈ 30 పడకల ఆసుపత్రి, పోస్ట్ మార్టం కేంద్రం ఏర్పాటుకై బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దారుకు వినతిపత్రాన్ని అందజేసి మాట్లాడారు. ఇక్కడి ప్రజలకు ప్రమాదవశాత్తు ఏ చిన్నగా గాయపడ్డా ఏదైనా పాము, తేలు కరవడంతో మెరుగైన వైద్యం లేక 42 కి.మీ దూరంలో ఉన్న భువనగిరికి వెళ్ళవలసి వస్తుందన్నారు. తద్వారా ఇక్కడ నుంచి భువనగిరి వెళ్లాలంటే సుమారుగా గంటన్నర సమయం పడుతుందని ప్రజలు అరచేతి ప్రాణాలతో ప్రయాణం చేయవల్సి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడున్నా ప్రజలు ఏదైనా అకాల మరణం పొందితే పోస్ట్ మార్టం సౌకర్యం లేక 50 కి.మీ దూరంలో రామన్నపేట వెళ్ళవలసి వస్తుందన్నారు. 30 పడకల ఆసుపత్రి తోపాటు పోస్ట్ మార్టం సౌకర్యం చేసినట్లయితే మోత్కూరుతో పాటు, గుండాల, ఆత్మకూరు(ఎం), అడ్డగూడూరు, తిరుమలగిరి, దేవరుప్పుల, నార్కట్ పల్లి మండలాలకు మంచి సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన నాయకులు జిల్లా నాయకులు కలిమేల నర్సింహ్మా పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్య గిరి, స్థానిక బీసీ నాయకులు గంజి రాములు, గుంటి ఆనందం, నాగప్ప, ముత్తయ్య, నరేష్, శ్రవణ్ పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతుల్లో ఉపాధి శిక్షణ ఉండాలి

- జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే



నవతెలంగాణ-ఆలేరుటౌన్

నేటి పరిస్థితులకు అనుగుణంగా యువతకు ఆధునిక సాంకేతిక పద్ధతులలో ఉపాధి శిక్షణ అందించాలని, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో గురువారం ప్రభుత్వ ఐటీఐ కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఐటిఐ శిక్షణ సంస్థలో కోపా, డ్రాఫ్ట్ మెన్ సివిల్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్స్, ఫిట్టర్, మెకానిక్ డీజిల్, మోటార్ మెకానిక్, టర్నర్, వెల్డర్ ట్రేడ్‌లలో శిక్షణా కార్యక్రమాలను పరిశీలించారు. వివిధ ట్రేడులలోని ట్రైనీలకు గల ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని ఉపాధి అవకాశాల గురించి ప్రిన్సిపాల్ హరికృష్ణ కలెక్టర్‌కు వివరించారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ బిల్డింగ్ పనులను కలెక్టర్ పరిశీలించారు. టీజీఐఐసీ ఇంజనీర్లతో మాట్లాడారు. అక్టోబర్ లోగా నిర్మాణ పనులు పూర్తి చేసి అప్పగించాలని వారికి సూచించారు. అనంతరం ఆలేరు మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులతో ఆయన ముచ్చటించి సమస్యలు తెలుసుకున్నారు. వర్షాకాలం నేపథ్యంలో సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి విష జ్వరాలు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ హరికృష్ణ, అధ్యాపకులు, మైనార్టీ ప్రిన్సిపల్ జి.లలిత, వార్డెన్ సయ్యదా ముస్కినా, సిబ్బంది అంజూమ్ విద్యార్థులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. సమస్యల పరిష్కారం కోసం హైద్రాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిరసన వ్యక్తంచేస్తున్న ఉపాధ్యాయులకు మద్దతు ప్రకటిస్తూ నిరసన చేపట్టామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు 11 సంవత్సరాలుగా ఒకే చోట పనిచేస్తూ కుటుంబాలకు దూరంగా బదిలీలు లేక అవస్థలు పడుతున్నట్టు తెలిపారు. తమకు వెంటనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, 010 పద్దు ద్వారా వేతనాలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు జారీచేయాలని, ఖాళీగా ఉన్న పీజీటీ, టీజీటీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దీపాజోషి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వృత్తిదారుల కష్టాలు ఎరిగిన నాయకుడు

- ఎమ్మెల్యే వేముల వీరేశంకు చేనేత నాయకుల సన్మానం



నవతెలంగాణ-రామన్నపేట

చేనేత వృత్తిదారుల కష్టాలు, బాధలు ఎరిగిన నాయకులు, ఎమ్మెల్యే వేముల వీరేశం అని రామన్నపేట మండల వీవర్ సెల్ ప్రధాన కార్యదర్శి గోశిక వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఎమ్మెల్యే వేముల వీరేశంను చేనేత నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపేట మండలంలోని భోగారం, సిరిపురం, వెల్లంకి గ్రామాలతో పాటు మునుగోడు, పోచంపల్లి లో చేనేత కార్మికుల జీవన స్థితిగతుల విషయంలో నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం అసెంబ్లీలో అద్భుతంగా ప్రసంగించారని, చేనేత వృత్తిదారుల కార్మికుల కష్టాలను చాలా విపులంగా వివరించారని ఆయన అన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలే కాకుండా దేశ ప్రజలకు తెలిసే విధంగా ప్రసంగించడం హర్షనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కూనురు సాయి కుమార్ గౌడ్, పద్మశాలి సంఘం అధ్యక్షులు కోడి పాండునాథ్, రాపోలు గణేష్, బొగరం గ్రామ చేనేత వృత్తిదారులు పాల్గొన్నారు.

నేత వస్త్రాలను కొనుగోలు చేయాలి



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

పేరుకుపోయిన వస్త్ర నిల్వలను ప్రభుత్వమే టెస్కాబ్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మండలములోని పుట్టపాక గ్రామంలో చేనేత కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడారు. చేనేత కార్మికులకు రూ.2లక్షల రుణమాఫీ వర్తింపచేయాలన్నారు. చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వర్కాల చంద్రశేఖర్ మాట్లాడుతూ చేనేత త్రిఫ్ట్, చేనేత చేయూత, చేనేత బీమా గత ప్రభుత్వం అమలు చేసిన విధంగా నూతన ప్రభుత్వం అమలు చేయాలన్నారు. పుట్టపాక వార్పు ఇక్కత్ వస్త్రాలను కరెంటు మొగ్గాలు పైన నడిపిస్తున్న యజమాన్యం పై తక్షణమే కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత జిల్లా కమిటీ సభ్యులు రాయరాల మల్లేష్, పుట్టపాక చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు రాంబాబు,కార్యదర్శి గంజి హరీష్, ఉపాధ్యక్షులు పోతురాజు,సిల్క్ సొసైటీ మాజీ కార్యదర్శి మిర్యాల శీను,చేనేత కార్మిక సంఘం మాజీ కార్యదర్శి వర్గాల వెంకటేష్, గండూరి అంబర్నాథ్,కైరం కొండ నవీన్, పలువురు చేనేత కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.



ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ పై హర్షం

నవతెలంగాణ-నకిరేకల్

ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రధాని నరేంద్ర మోడీ హామీ ఇచ్చిన కారణంగానే వర్గీకరణ సాధ్యమైందన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ మూడు దశాబ్దాల కృషి ప్రధాని మోడీ హామీ వలనే సాధ్యమైందని పేర్కొన్నారు.

డిపో కేడర్ ఉద్యోగుల ఎంపిక

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

భారత ఆహార సంస్థ, నల్గొండ కార్యాలయంలో నూతనంగా ఉద్యోగంలో చేరిన వారిలో డిపో కేడర్ కు చెందిన పలువురిని హైదరాబాదు ప్రాంతీయ కార్యాలయం ఆదేశాల మేరకు సంస్థ నల్గొండ గోదాంలో గురువారం క్షేత్ర స్థాయి శిక్షణకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సంస్థ నల్గొండ డివిజనల్ మేనేజర్ సుశీల్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, ఈ బ్యాచ్ వారికి రెండు వారాల పాటు సంస్థ గోదాముల్లో సమగ్రంగా క్షేత్ర స్థాయి శిక్షణ ఇస్తామని తెలిపారు. పెరుగుతున్న సాంకేతికత వాడకాన్ని మరింత ఆకళింపు చేసుకుని, తద్వారా సంస్థ పురోగతికి తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ రవి కుమార్, కాసిరెడ్డి, సుకుమార్, ఉద్యోగులు రవితేజ, ఉష, ఆశ, పవన్, మౌనిక, స్వాతి, యూనియన్ ప్రతినిధి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌కు కొనసాగుతున్న వరద నీరు

- 535.60 అడుగులకు చేరుకున్న జలాశయం నీటిమట్టం
- నేడు నీటి విడుదల

నవతెలంగాణ-నాగార్జున సాగర్

నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతుంది.దీంతో జలాశయం నీటితో కళకళలాడుతుంది. ఎగువ నుండి భారీ ఇన్ ఫ్లో కొన సాగుతుండడంతో నేడు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారంనాడు నాగార్జునసాగర్ కు చేరుకుని డ్యామ్ ను సందర్శించి అనంతరం ఎడమ కాల్వకు నీటి విడుదల చేయనున్నారు. గతేడాది కాల్వకు నీరు లేక ఆయకట్టు రైతులు అనేక అవస్థలు పడ్డారు. ఈ ఏడాది నీటి విడుదల చేస్తుండటం,ఆయకట్టులో ఖరీఫ్ సాగుకు ఎలాంటి డోక లేకపోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నీటిని పొదుపుగా వాడుకుంటే రెండవ పంటకు కూడా సరిపడా నీరు వచ్చే అవకాశాలు ఉన్నాయి. శ్రీశైలం డ్యామ్ 10 క్రస్ట్ గేట్లను 15 అడుగుల మేర ఎత్తి



3,65,534 క్యూసెక్కుల నీటిని,విద్యుత్ ఉత్పాదన ద్వారా 71,368క్యూసెక్కుల నీటిని మొత్తం 4,36,902క్యూసెక్కుల వరద నీటిని నాగార్జునసాగర్ రిజర్వాయర్ కు విడుదల చేస్తుండడంతో డ్యామ్ నీటి మట్టం క్రమేణా పెరుగుతుంది.దీనితో నాగార్జునసాగర్ ప్రస్తుతం జలాశయం పుటిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగ ప్రస్తుతానికి 535.60 అడుగుల వద్ద నీరు నిల్వ ఉంది.పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 179.2854 టీఎంసీల నీరు నిల్వ ఉంది. శ్రీశైలం జలాశయం గరిష్ట సాయి నీటిమట్టం 885 అడుగులు కాగా నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు ప్రస్తుతం 884.40 అడుగులకు చేరింది. ఇది 212.4385 టీఎంసీలకు సమానం.ఎగువనున్న ఆల్మట్టి నుండి శ్రీశైలం వరకు ఉన్న జలాశయాలన్నీ నిండుకుండలా జలకళను సంతరించుకున్నాయి.

నేటి నుండే ఎడమ కాలువ ఆయకట్టుకు నీటి విడుదల

ఎడమ కాలువ కింద ఆయకట్టుకు నేటి నుండే రాష్ట్ర మంత్రులు నీటి విడుదల చేయనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు ఖమ్మం జిల్లాలోని ఆయకట్టుకు నీటి విడుదల చేయనున్నట్టు ఎన్ఎస్పి అధికారులు తెలిపారు.

షిర్డియాత్రకు వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదం

- లారీని ఢీకొన్న మినీబస్సు..
- 15మందికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-గరిడేపల్లి

మినీ బస్సులో షిర్డియాత్రకు వెళ్లి వస్తుండగా బస్సు లారీ ఢీకొని 15 మందికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని కీతవారిగూడెం వద్ద బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని విజయనగరం, విశాఖపట్టణం, కాకినాడకు చెందిన 21 మంది సాయి భక్తులు తీర్థయాత్రకు గత నెల 24వ తేదిన మినీ బస్సులో బయలుదేరారు. దీనిలో భాగంగా షిర్డీకి వెళ్లి తిరుగు ప్రయాణంలో పలు సాయి దేవాలయాలను సందర్శించుకుంటు వస్తున్నారు. బుధవారం సాయంత్రం నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల గ్రామ శివారులో ఉన్న సాయిబాబా ఆలయాన్ని సందర్శించి బయలుదేరారు. ఈ క్రమంలో గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం. గ్రామ శివారులో హుజుర్నగర్ వైపుకు వెళ్తున్న మినీ బస్సు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారిని ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సు ముందుభాగం నుజ్జు నుజ్జయ్యింది. బస్సు నడుపుతున్న డ్రైవర్తో పాటు అదనపు డ్రైవర్‌కి తీవ్రగాయాలు కాగా, బస్సులో ప్రయాణిస్తున్న 13మందికి గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కు పోవటంతో స్థానికుల సహయాంతో బయటకు తీశారు. గాయపడిన వారిని హుటాహుటిన హుజుర్నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరు డ్రైవర్లను సూర్యాపేట జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రయాణికులంతా 50 సంవత్సరాల వయస్సుపైబడినవారే ఉన్నారు. ప్రమాదం జరిగిన తీరును. చూసిన వారందరు ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడం అదృష్టమన్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



- మధ్యలో అడ్డుకున్న పోలీసులు

నవతెలంగాణ-అడ్డగూడూరు

అసెంబ్లీలో రాష్ట్రంలో మహిళల శాంతి భద్రలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వివరిస్తూ మాట్లాడిన మాజీ మంత్రి, మాజీ ఉప ముఖ్యమంత్రి సబితా ఇంద్రారెడ్డిని కించ పరిచే విధంగా మాట్లాడిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పాలని గురువారం మండల కేంద్రంలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు తుంగతుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ఆదేశాల మేరకు అడ్డగూడూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసినట్టు తెలిపారు. అయితే పోలీసులు సీఎం దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని మధ్యలో అడ్డుకున్నట్టు తెలిపారు. తదనంతరం అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ మహిళలు అంటే చాల చిన్నచూపుగా ఉందని నిన్నటి అసెంబ్లీలో మాజీ మంత్రి మాజీ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి సబితా ఇంద్రారెడ్డిని అగౌరవ పరిచే విధంగా మాట్లాడిన సిఎం రేవంత్ రెడ్డి సామాన్య తెలంగాణ మహిళలను ఇంకా ఎలా మాట్లాడుతాడని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పేంతవరకు ఉద్యమిస్తామని తెలంగాణ తెలంగాణ మహిళల ఆత్మగౌరవం కాపాడే పార్టీ ఏదైనా ఉందంటే అది బిఆర్ఎస్ పార్టీ నేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి దర్శనాల అంజయ్య ,ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యం గౌడ్,మాజీ గ్రంథాలయ చైర్మన్ పాశం విష్ణు,మండల కో ఆప్షన్ మెంబర్ మాథాను ఆంథోని,మాజీ యంపిటీసి పూలపెల్లి జనార్ధన్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు నాగులపెల్లి దేవగిరి,పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి,బిఆర్ఎస్ మహిళా ఉపాధ్యక్షురాలు మాథాను అనిత,ప్రధాన కార్యదర్శి చౌగోని మంజుల, బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు,బిఆర్ఎస్వీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్,బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు పయ్యావుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



బీజీఆర్‌ను ఆశీర్వదించిన మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్

బీజీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బచుపల్లి గంగాధర్‌రావు జన్మదినోత్సవం సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైదరాబాదులో ఆయన నివాసంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం నకిరేకల్, మునుగోడు ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయన వెంట డీసీఎంఎస్ చైర్మెన్ బోళ్ల వెంకట్ రెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, నకిరేకల్ మాజీ ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి తదితరులున్నారు. అనంతరం నకిరేకల్ పట్టణంలో బాణసంచా కాల్చి భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రీ శ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో జన్మదినోత్సవ అభినందన సభ నిర్వహించారు.

వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తలు ఉత్తమం

- మునిపంపుల పీహెచ్‌సీ మండల వైద్యులు డాక్టర్ అశ్విని కుమార్



నవతెలంగాణ-రామన్నపేట

వ్యాధులు వచ్చిన తర్వాత బాధలు పడుడు కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ఉత్తమమని మునిపంపుల పీహెచ్‌సీ మండల వైద్యాధికారి డాక్టర్ అశ్విన్ కుమార్ సూచించారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీసనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా వర్షకాలంలో ఈగలు, దోమల ఉధృతి అధికంగా ఉంటుందని, మంచినీరు కలుషితం కూడా అవుతుందని ఆయన తెలిపారు. కలుషితమైన ఆహారం భుజించుట వలన విరోచనాలు, వాంతులు, టైఫాయిడ్, పచ్చకామెర్లు, వచ్చే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. దోమల వలన ఫైలేరియా, డెంగీ, మలేరియా, చికెన్ గునియా, మెదడు వాపు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని, పరిసరాల పరిశుభ్రతను కూడా కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ వ్యాధులు వ్యాపించకుండా ఉంటాయన్నారు. నీరు ఎక్కడైతే నిలువ ఉంటుందో అక్కడ దోమ వృద్ధి చెందుతాయని ఆయన తెలిపారు. మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా డెంగీ దోమ మన ఇండ్లళ్ళల్లలోనే పుడుతుందని, మన ఇంట్లో వాడిపడేసిన ప్లాస్టిక్ గ్లాస్సులలో, తాగి పడేసిన కొబ్బరిబొండాలలో, పగిలిపోయిన కుండళ్ళలో, వాడిపడేసిన టైరళ్లలో, పూల కుండీలలో, ఎయిర్ కూలర్ లలో ఉన్న నీటిలో వంటి వాటిలో డెంగీ దోమలు పుడతాయన్నారు. సాయంత్రం 5 గంటల నుండి, 8 గంటల వరకు డోర్స్, కిటికీలు మూసి పెట్టాలని, దోమలు ఇండ్లళ్ళలోకి రాకుండా ఉంటాయన్నారు. మన వ్యక్తిగత ముందస్తు జాగ్రత్తల వల్లనే రోగాలు దరి చేరేవని వ్యాధుల బారిన పడకుండా ఉంటామని ఆయన తెలిపారు.

హాస్టల్ విద్యార్థుల సౌకర్యార్థం బస్సులను ఆపాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

డాన్ బోస్కో జూనియర్ కళాశాల, అదేవిధంగా ప్రభుత్వ గిరిజన బాలుర హాస్టల్ వద్ద విద్యార్థుల సౌకర్యార్థం బస్సులను ఆపాలని కోరుతూ గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని సాగర్ రోడ్ లో ప్రభుత్వ గిరిజన బాలుర హాస్టల్, అదేవిధంగా డాన్ బోస్కో కళాశాలు ఉన్నాయని తెలిపారు. వాటిలో సుమారు 150 మంది విద్యార్థులు వసతి పొందుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాలిటెక్నిక్, నాగార్జున డిగ్రీ కళాశాల, ఐటిఐ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. మాచర్ల, నల్గొండ సర్వీస్ బస్సులను ఆపకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులకు బస్సు పాస్ సౌకర్యం ఉన్న బస్సు నిండిపోయిందన్న సాకుతో బస్సులను ఆపకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన చెందారు. దీంతో చేసేదేమీ లేక విద్యార్థులు ఆటోలలో రెండు పీరియడ్ల అనంతరం కళాశాలకు చెరుకు వలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అంతేకాకుండా ఎంజియూ ఇంజనీరింగ్ విద్యార్థులు కూడా ఈ హాస్టల్ లో ఉన్నారని, బస్సులు ఆపకపోవడంతో పరీక్షలను కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. తక్షణమే ఆర్టీసీ డిపో మేనేజర్ స్పందించి సమస్యను పరిష్కరించాలని, బస్సును నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. బస్సులు ఆపని పక్షంలో ఆర్టీసీ డిపో కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్గొండ డివిజన్ కార్యదర్శి హర్షవర్ధన్,యశ్వంత్, జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్, మధు, శంకర్, వీరన్న, వెంకట్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

అరెస్ట్ చేసిన నాయకులను విడుదల చేయాలి

- దండంపల్లి సత్తయ్య



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా చేసిన తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకుల ను అరెస్టు చేయడన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు వైద్యా ఆరోగ్య శాఖలోని మౌలిక సమస్యలు పరిష్కారం చేయకుండా కాలయాపన చేస్తున్నది. కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తారా చేయరా ఇప్పటిదాకా నిర్ణయం చేయలేదని పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్ వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కార్యాలయం కోఠి దగ్గర ధర్నా చేపడితే బలవంతంగా పోలీసులు అరెస్టు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం కాంట్రాక్టు వర్కర్లకు 26 వేలు వేతనాలు నిర్ణయించాలని కోరారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నకిలీ విత్తనాలను అరికట్టాలి



- సీడ్ కార్పొరేషన్ చైర్మెన్ సుకేత్ అన్వేష్ రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

నకిలీ విత్తనాలను అరికట్టాలని సీడ్ కార్పొరేషన్ చైర్మెన్ సుకేత్ అన్వేష్ రెడ్డి ఆదేశించారు. గురువారం పట్టణంలోని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ, గిడ్డంగులను సందర్శించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సమయంలో ఏ విత్తనాలువాడాలి ఏ ఎరువులు వాడాలి అనే విషయాన్ని వారితో చర్చించి ఉన్నతాధికారులతో మాట్లాడారు. మార్కెట్లోకి వస్తున్నటువంటి నకిలీ విత్తనాలని పసిగట్టి వాటిని నిర్మూలించాలని అధికారులను సూచించారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని చెప్పారు రైతును అన్ని విధాలుగా ఆదుకు నేందుకు ప్రభుత్వం ముందుంటు ందన్నారు. అంతకుముందు గోదాములు తిరుగుతూ స్టాక్ వివరాలను అడిగి తెలుచుకున్నారు ఈ కార్యక్రమం లో డీసీసీ అధ్యక్షులు కెతావత్ శంకర్ నాయక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిళ్ల శ్రీనివాస్, తమ్ముడ బోయిన అర్జున్, తలకొప్పుల సైదులు, దామరచర్ల మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ ,కౌన్సిలర్లు గంధం రామకృష్ణ ,దేశిడి శేఖర్ రెడ్డి, బత్తుల సాయి ప్రసన్న, అధికారులు సిహెచ్.కృష్ణవేణి, సంధ్యారాణి, ఆదినారాయణ రెడ్డి, వినయ్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రైతు ఉద్యమ నాయకులు రాములుకు ఘన నివాళి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రైతు సంఘం నల్గొండ పట్టణ ఉపాధ్యక్షులు గడ్డం రాములు మరణం రైతు ఉద్యమానికి తీరని లోటు అని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు కుంభం కృష్ణారెడ్డి అన్నారు. గురువారం జూలకంటి ఇంద్రారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన గడ్డం రాములు దశదినకర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో జరిగిన ప్రతి కార్మిక, కర్షక పోరాటాల్లో పాల్గొనే వారిని గుర్తు చేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్లెం బుచ్చిరెడ్డి, పాక మల్లయ్య, విష్ణు మూర్తీ, వెంకేటేశ్వరు, నారాయణ, బాస్కర్ రెడ్డి,పుల్లయ్య, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖులు నివాళులు..

అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం (ఏఐపీఎస్ఓ) జిల్లా సమితి సభ్యులు గడ్డం రాములు మరణం శాంతి ఉద్యమానికి తీరని లోటని ఏఐపీఎస్ఓ సీనియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి అన్నారు. రాములు దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించి వారికుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం సందుకి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాములు ప్రపంచ శాంతి కోసం జరిగే ప్రతి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కట్ట వెంకట్ రెడ్డి, గుర్రం కట్ట వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య, నాయకులు కష్టాల వెంకన్న, ముండ్ల ముత్యాలు, బరిగెల వెంకటేష్ కోమటిరెడ్డి అనంతరెడ్డి, శ్యామ్ సుందర్, తదితరులు పాల్గొన్నారు.

పీఎం భార్గవ కృషి మరువలేనిది



నవతెలంగాణ-మిర్యాలగూడ

దేశంలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించ డానికి శాస్త్రవేత్తలలో పీఎం భార్గవ కృషి మరువ లేనిదని తెలంగాణ టీచర్స్ ఫోరమ్ నాయకులు కస్తూరి ప్రభాకర్ అన్నారు. గురువారం పీఎం భార్గవ 7వ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక మిర్యాల గూడలోని కెఎల్ఎన్ జూనియర్ కళాశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కస్తూరి ప్రభా కర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 51 ఏ హెచ్ ఆర్టికల్ రూపకల్పనలో పీఎం భార్గవ కృషి ఉన్నదని నేటి విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకొని ఆధునిక శాస్త్రవేత్తలుగా మారాలని అన్నారు. నాటికి నేటికి శాస్త్రీయ దృక్పథమే రుసువైనదని అశాస్త్ర విషయాల జోలికి వెళ్లకుండా విద్యార్థులు పరిశోధన రంగంలో రానించి మంచి శాస్త్రవేత్తలుగా భవిష్యత్తులో ఎదగాలన్నారు. తదనంతరం జన విజ్ఞాన వేదిక నాయకులు బ్రహ్మారెడ్డి రచించిన హెల్త్ డ్రింక్ కావాలా కూల్ డ్రింక్ కావాలా,ఆహార పదార్థాలలో కల్తీని గుర్తించడం ఎలా అనే పుస్తకాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కిరణ్ కుమార్, ప్రిన్సిపల్ నరేందర్ రెడ్డి జనవిజ్ఞాన వేదిక నాయకులు కొండల్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, అధ్యాపకులు, తెలంగాణకళావేదిక అంకెపాక కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబా పాఠశాలను సందర్శించిన సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న కస్తూర్బా పాఠశాలను గురువారం సీపీఐ(ఎం) నాయకులు సందర్శించారు.ఈ సందర్భంగా రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ కస్తూరిబా పాఠశాలను మండలం ఏర్పడిన సంవత్సరం తర్వాత కేటాయించారన్నారు. కానీ అప్పటినుండి కుక్కడం,శెట్టిపాలెం గ్రామాలలో మాడుగుల పల్లికి చెందిన కస్తూరిబా పాఠశాలను కొంతకాలం నడిపిన అనంతరం సౌకర్యాల దృష్ట్యా అట్టి పాఠశాలను తిప్పర్తి కస్తూరిబా పాఠశాలలో కొనసాగించారని తెలిపారు.గత ప్రభుత్వం మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ నిధులు కేటాయించకుండా అలసత్వం వహించడం వల్ల పాఠశాల నేడు అనేక సమస్యలతో దర్శనమిస్తున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. తరగతులు ప్రారంభం అయినప్పటికీ ఆరో తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థినులు సరిగా హాజరు కావటం లేదని,సౌకర్యాలు లేక తరగతి గదులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. అధికారులు స్పందించి నిర్మాణంలో ఉన్న కస్తూర్బా పాఠశాలను యుద్ధ ప్రాతిపదికన నాణ్యత ప్రమాణాలు పాటించి పూర్తి చేసి తరగతులు నిర్వహించే విధంగా పిల్లలకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్,మండల సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్,విష్ణు,మల్లారెడ్డి, వెంకయ్య,రాచకొండ నాగరాజు, మాధవ్, ఫకీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

మండల పరిధిలోని కొత్త బాయి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం హైదరాబాద్‌కు చెందిన మనీ వర్ధన్ రెడ్డి ఆర్థిక సహాయంతో కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, పెన్నులు, స్కేలు, పెన్సిల్లు, వాటర్ బాటిల్ పంపిణీచేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్తబాయి గ్రామానికి చెందిన దోమల రాహుల్‌కు సైకిల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాత్



నాగేశ్వరరావు మాజీ ఎంపీటీసీ పిల్లి. రామస్వామి, కాట్ల కృష్ణ గౌడ్, వసుకుల కృష్ణ, మామిళ్ల యాదయ్య, పిల్లి కృష్ణ, శేఖర్, పిల్లి కొండల్, మావిళ్ళ వెంకటయ్య, అంజి ,నరేంద్రబాబు, శ్రీనివాస్ నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు జిల్లాలో మంత్రుల పర్యటన

- సాగర్ నుండి నీటిని విడుదల చేయనున్న మంత్రులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి, రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, నేనావత్ బాలు నాయక్ లు నేడు నల్లగొండ జిల్లాలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 2 : 25 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుండి హెలికప్టర్ లో బయలుదేరి 2:30 గంటలకు నాగార్జునసాగర్ లోని బుద్ధ వనం కు చేరుకుంటారు. మధ్యాహ్నం 3:40 గంటలకు నాగార్జున సాగర్ ఎడమ కాలువ నుండి నీటి విడుదల చేస్తారు. 4 :20 గంటలకు నాగార్జునసాగర్ డ్యామ్ ను పరిశీలిస్తారు. సాయంత్రం 5 గంటలకు విజయ విహార్ చేరుకుంటారు. 5:30 గంటలకు తిరిగి హైదరాబాద్ వెళతారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే కాంగ్రెస్‌పై విమర్శలు



యాదగిరిగుట్ట రూరల్ :ఆలేరు అభివృద్ధిని ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్, బీజేపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని యాదగిరిగుట్ట మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, పిఎసిఎస్ డైరెక్టర్ ఏమాల ఎలెందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గురువారం, ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పరిపాలనలో మహిళలు, బడుగు బలహీన వర్గాలు సంతోషంగా ఉన్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో మంత్రివర్గ విస్తరణలో మహిళలకు సుమిచిత స్థానం కల్పించలేదని, ఇప్పుడు మహిళలను అవమానించారని మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి మహాలక్ష్మి పథకంతో ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసిందని అన్నారు. రైతు రుణమాఫీతో రైతులకు చేదోడు వాదోడుగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు, అగ్రవర్ణ పేదలకు, బడుగు బలహీన వర్గాలకు, దళితులకు అండగా ఉంటుందని అన్నారు.

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

నవతెలంగాణ- నకిరేకల్

బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 30శాతం నిధులు కేటాయించి పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి పోలే పవన్, నాయకులు పిట్టల అనిల్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ఆ సంఘం జాయ్ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా విద్యారంగం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టకపోవడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యాన్ని తెలియజేస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు డి.రాజు, ఎం.రాకేష్, ఆర్.రవి, కర్ణాకర్, ప్రేమ్ కుమార్, నవీన్, సురేష్, వెంకటేష్,రాజు, ప్రణయ్, ప్రభు, వెంకన్న పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు ఏ రూపంలో ఉన్నా నియంత్రించాల్సిందే



- వచ్చేవారం గంజాయి వ్యతిరేక వారోత్సవం నిర్వహించాలి
- కలెక్టర్ నారాయణ రెడ్డి

నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లాలో మాదకద్రవ్యాలు ఏరూపంలో ఉన్న నియంత్రించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు.ఇందులో భాగంగా మాదక ద్రవ్యాల నియంత్రణపై పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.గురువారం తన చాంబర్లో జిల్లా ఎస్పీ శరథ్ చంద్ర పవార్ తో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి నార్కో కో- ఆర్డినేషన్ సెంటర్ కమిటీ (ఎన్ కార్డ్) (మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ) సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణకు పోలీసు యంత్రాంగం కృషి చేస్తున్నప్పటికీ పోలీసు తో పాటు, ఇతర సంబంధిత శాఖలన్నీ సంపూర్ణ సహకారం అందించినప్పుడే పూర్తిస్థాయిలో మాదక ద్రవ్యాలను నియంత్రించే అవకాశం ఉందని అన్నారు.వచ్చేవారం ప్రత్యేకించి నల్గొండ జిల్లాలో గంజాయి వ్యతిరేక వారోత్సవం నిర్వహించాలని ఆయన తెలిపారు. గంజాయి వ్యతిరేక వారోత్సవం భాగంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు, పోస్టర్లు, హోర్డింగులు, ఏర్పాటు చేయాలని, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలు,సినిమా థియేటర్లు,స్థానిక కేబుల్ చానల్లలో గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ నెల7 నుండి అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు సంబంధించిన శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మరుసటి రోజు 2 కె రన్ నిర్వహించాలని చెప్పారు. సోమవారం మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఈ అంశంపై ప్రత్యేకించి అవగాహన కల్పించాలని సూచించారు. అంతేకాక స్వతంత్ర దినోత్సవం సందర్భంగా గంజాయి పై ప్రత్యేకించి ఒక శకటాన్ని, స్టాల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాలు, ప్రత్యేకించి గంజాయి వినియోగం ,రవాణా ఎక్కువగా ఉందని, జాతీయ రహదారి నిడివి సుమారు 70 కిలోమీటర్లు ఉండడం,గంజాయి రవాణాకు అనుకూలంగా ఉన్నందున గంజాయి రవాణా జరుగుతున్నదని తెలిపారు. గంజాయిని నియంత్రించేందుకు జిల్లాలో మిషన్ పరివర్తన ద్వారా పోలీసు శాఖ ప్రతి గ్రామానికి ఒక పోలీస్ అధికారిని ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నప్పటికీ ,ఇతర శాఖల సహకారం తప్పనిసరి అని అన్నారు. ఎక్కడైనా పొలాలు,అటవీ ప్రాంతంలో గంజాయి పండించినట్లయితే వాటిని గుర్తించి పోలీసులకు సమాచారం అందించేలా వ్యవసాయ, అటవీ శాఖలు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ, దేవరకొండ, ఆర్డిఓ లు రవి, శ్రీరాములు, డిఆర్డిఓ నాగిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, డిఈఓ బిక్షపతి, డిఐఈఓ దశ్రు నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ హుస్సేన్ బాబు, అటవీ, పోలీస్, రెవెన్యూ అధికారులు, మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలి

- జీఓ 50ని రద్దుచేయాలి: అఖిలపక్ష పార్టీల నాయకులు



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్‌లో సబ్ కోర్టు ఏర్పాటుచేయాలని, రామన్నపేటలో సబ్ కోర్టు ఏర్పాటుచేస్తూ వెలువడిన జీఓ 50ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా అధ్యక్షత వహించారు. వివిధ పార్టీల నాయకులు, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొని మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో చౌటుప్పల్ రెండవ రెవెన్యూ డివిజన్ అన్నారు. ఈ ప్రాంతంలో ఏసీపీ కార్యాలయం ఉందన్నారు. దినదిన అభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్‌లో సబ్ కోర్టు ఏర్పాటుచేయాలన్నారు. 60శాతం కేసులు ఉన్న చౌటుప్పల్ కాదని 40శాతం కేసులు ఉన్న రామన్నపేటకు తప్పుడు సమాచారంతో జీఓ 50 తీసుకువచ్చి మంజూరుచేయడం సరైంది కాదన్నారు. తక్షణమే పునర్ సమీక్షించి చౌటుప్పల్‌కు సబ్‌కోర్టు మంజూరుచేయాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్థన్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కార్యదర్శి గుణమోని వెంకటేశం, టీడీపీ అధ్యక్షులు సుర్వి జంగయ్యగౌడ్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గంగదేవి సైదులు, నాయకులు పబ్బు రాజుగౌడ్, ఎమ్‌డి.పాషా, బూర్గు కృష్ణారెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, బడుగు లక్ష్మయ్య, ముత్యాల భూపాల్‌రెడ్డి, సాయిలు, ఆలె చిరంజీవి, ఐలు జిల్లా ఉపాధ్యక్షులు తడక మోహన్, సహాయకార్యదర్శి ఎమ్‌డి.ఖయ్యూమ్, నల్ల పర్వతాలు, రాజపేట వెంకటేశం, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, డీవైఎఫ్ఐ నాయకులు పల్లె మధుకృష్ణ, యాట వెంకటేశం, కాసుల వెంకటేశం, చెరుకు లింగస్వామి పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు రూ.6 వేల పింఛన్ ఇవ్వాలి

- ఎండి. సలీం, దండంపల్లి సత్తయ్య



నల్గొండ కలెక్టరేట్:50 ఏండ్లు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు 6 వేల పెన్షన్ ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సుందరయ్య భవన్‌లో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్‌ల జనరల్ బాడీ సమావేశాలు వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ రంగం నుండి ఒక శాతం పన్ను ద్వారా జమ అవుతున్న సంక్షేమ బోర్డు నిధులను ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి ఉపయోగించకుండా పక్కదారి పట్టిస్తుందని ఆరోపించారు. గత ప్రభుత్వం ద్విచక్ర వాహనాలను ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పిందని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన భవననిర్మాణ కార్మికులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ద్వారా 50 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, సాధారణ మరణానికి ఇస్తున్న లక్ష 30 వేల రూపాయలను 5 లక్షలకు పెంచాలని, ప్రమాద మరణానికి ఇస్తున్న ఆరు లక్షల 30 వేలను పది లక్షలకు పెంచాలని, ప్రసూతి, వివాహ కానుకలను 30,000 నుండి లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. లేబర్ కార్డులో కుటుంబ సభ్యుల నమోదు, ఆధార్ అప్డేట్ చేయడానికి ఏ ఎల్ ఓ కు అనుమతించాలని, కార్మిక శాఖ కార్యాలయంలో ఖాళీ గా ఉన్న ఉద్యోగుల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నలగొండ పట్టణ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గా భీమనపల్లి శంకర్‌లి ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వేర్వేరుగా జరిగిన ఈ సమావేశాలలో తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు సలివోజు సైదాచారి, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు కత్తుల జగన్, కార్యదర్శి జి. రమేష్, కోశాధికారి బైరు నరసింహ, కార్పెంటర్ యూనియన్ కార్యదర్శి దాసోజు ప్రభు చారి, ఉపాధ్యక్షులు ఆంజనేయులు సోమయ్య చారి, శ్రీనివాస చారి, తదితరులు పాల్గొన్నారు.

21, 22 తేదీల్లో వ్యకాస జిల్లాస్థాయి శిక్షణా తరగతులు

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు



నవతెలంగాణ-సూర్యాపేట

ఈ నెల 21, 22 తేదీల్లో మోతే మండలం రాఘవాపురం ఎక్స్ రోడ్డు లోని శ్రీనివాస ఫంక్షన్ హాల్‌లో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జరిగిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12,000 రూపాయల వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నేటికీ ఏ ఒక్క ఇల్లు నిర్మాణం చేపట్టలేదన్నారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పేదల ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలని కోరారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల కూలి రేట్లు పెంచేందుకు ప్రభుత్వం వెంటనే కొత్త జీవో విడుద చేయాలని పేర్కొన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లను పెంచే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి తగిన విధంగా నిధులు విడుదల చేయలేదని ఆరోపించారు. ఈ నెల 2 నుండి 10 వరకు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ రంగంలో పని చేస్తున్న వ్యవసాయ కార్మికులకు వేతనాలు పెంచాలని వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహి స్తామన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం, జిల్లా ఆఫీస్ బేరర్స్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సోమపంగా జానయ్య, పోసనబోయిన హుస్సేన్, కడెం కుమార్, గుంజ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి, వనం సోమయ్య, సైదయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా నాయకులు చిన్నపంగా నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాలు నియంత్రన

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

సీసీ కెమెరాలు నేరాలను నియంత్రించడంలో కీలక పత్ర పోషిస్తాయని హెడ్ కానిస్టేబుల్ శ్యాంసుందర్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులు కనిపించినట్లయితే పోలీసులకు లేదా 100 నెంబర్కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్‌లో కరంటూతూ రవీందర్, చంద్రశేఖర్, గుమ్మి శంకర్,కుమ్మరి సంఘం అధ్యక్షులు చిలువేరు నరసింహ, నాయకులు బొడ్డుపల్లి గాలయ్య, కొండూరు ముత్యాలు, చిలువేరు వెంకులు, వెంకటేశం, శ్రీను,రాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు అభినందనీయం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించడం అభినందనీయమని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 130 సంవత్సరాలుగా సుదీర్ఘంగా మాదిగ మాదిగ ఉపకులాల వర్గీకరణ కు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీలను ఏబిసిడిలు వర్గీకరణ చేయాలని రాస్తారోకోలు చేశామన్నారు. చివరికి జైలు జీవితం అనుభవించామని ఎన్నో రోజుల పోరాట ఫలితమే సుప్రీంకోర్టు అనుకూల తీర్పు ఇవ్వ డమని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బూడిద జానీ నాయకులు సుంచు ప్రేమ్ ,ఆకారపు లక్ష్మీనారాయణ ,గుర్రం మహేందర్ గూడపు మధు నర్సింగ్ మాటూరు శివ మాటూరి నవీన్ సుంచు బాబు పాల్గొన్నారు.

ఒరాకిల్ సాఫ్ట్‌వేర్ కంపెనీకి ఆయేషా తఖి ఎంపిక

- వార్షిక వేతనం రూ. 34 లక్షలు
- ఎన్ఐటి నాగపూర్ లో జరిగిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో సత్తా చాటిన అమ్మాయి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణా నికి చెందిన ఆయేషాతఖి బీటెక్ (4వ సంవత్సరం) నీట్ నాగపూర్ లో సీఎస్‌సీవిద్యను అభ్యసిస్తుంది. ఇటీవల ఎన్ఐటి నాగపూర్‌లో జరిగిన క్యాంపస్ రిక్రూట్మెంట్ లో ప్రముఖ ఒరాకిల్ ఎంఎన్‌సీ సాఫ్ట్ వేర్ డెవలపర్ గా రూ 34 లక్షల వార్షిక వేతనానికి ఎంపికైంది. ఆయేషాతఖి తండ్రి ఎండి నుస్రత్ అలీ, మిర్యాలగూడ బీసీ హాస్టల్ వసతిగృహ సంక్షేమ అధికారిగా పనిచేస్తుండగా తల్లి అజ్మతునిసాబేగం ప్రైవేట్ టీచర్ గా పనిచేస్తున్నారు. ఆయేషాతఖి ఒకటో తరగతి నుంచి నాలుగో తరగతి వరకు మిర్యాలగూడ పట్టణంలోని మెయిన్ బజార్‌లో గల "శ్రీ విద్యోదయ స్కూల్"లో విద్యను అభ్యసించింది. ప్రముఖ వైద్యుడు డాక్టర్ మువ్వా రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జ్యోతి స్కూల్లో ఐదో తరగతి విద్యాని అభ్యసించి, సిటీ సెంట్రల్ స్కూల్ చిల్లేపల్లి నేరేడుచర్ల మండలంలో ఆరో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు విద్యను అభ్యసించింది. మిర్యాలగూడ పట్టణంలోని ఎస్. పి.ఆర్ స్కూల్‌లో తొమ్మిదో తరగతి నుంచి పదో తరగతి విద్యను అభ్యసించింది. ఇంటర్ శ్రీ చైతన్య కళాశాల హైదరాబాదులో విద్యను అభ్యసించారు.ఆయేషాతఖి 2021 సంవత్సరంలో జేఈఈ మెయిన్స్ 99.22 పర్సంటైల్ (8054 ఓపెన్ కేటగిరి లో ఆల్ ఇండియా ర్యాంక్) సాధించి నీట్ నాగపూర్ లో సి.ఎస్.ఈ. లో చేరింది. జాన్ డీర్ లో సాఫ్ట్ వేర్ డెవలపర్ గా ఇంటర్న్ షిప్ పూర్తి చేసుకున్నారు. ఒరాకిల్ ప్రాంగణ నియామకంలో సాఫ్ట్ వేర్ డెవలపర్ గా 34 లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయేషాతఖి మాట్లాడుతూ తన తల్లిదండ్రులు నుస్రత్ అలీ,అజ్మతునిసాబేగంతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులైన బాబాయిలు ఇస్తేఖార్‌అలీ, అబ్దుల్ రహీం, అబ్దుల్ కరీం, మామయ్యలు ఎండి సలీం, ఎండి కలీం కుటుంబ సభ్యులు, గురువుల ఆశీర్వాదంతో ఈ స్థాయికి చేరుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా గురువులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయేషాతఖికు సీనియర్ జర్నలిస్ట్ ఎండి అస్లం అభినందనలు తెలియజేశారు.

రైతులు సొంత ఖర్చులతో కంపచెట్ల తొలగింపు

- రూ. 22వేలు ఖర్చు
- పట్టింపు లేని పాలకులు



నవతెలంగాణ-పెద్దవూర

మండల పరిధిలోని కొత్తలూరు గ్రామనికి చెందిన రైతులు గత రెండు రోజులుగా కొత్తలూరు నుంచి నులక వారిగూడెం,(కొట్టాల)వెళ్లే రెండున్నర కిలోమీటర్లు రోడ్డుకు ఇరువైపుల అడ్డంగా ఉన్న కంప చెట్లను రైతులే ఒక్కక్కరు 1,000నుంచి 2000 లు సొంత ఖర్చులతో రోడ్డుకు ఇరువైపుల వున్న కంపచెట్లు తొలగిస్తున్నారు. పదేళ్లుగా రోడ్లను కమ్మేసిన కంపెచేట్లతో ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులకు విన్నవించినానిమ్మకు నిరెత్తిన్నట్లుగా వున్నారు. దాంతో ఈ రోడ్డులో చెట్లు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయి.ఈ రోడ్డుకు ఇరువైపుల దాదాపు 100 మందికి రైతులు మూడేకారాల నుంచి ఐదు ఎకరాలు కలిగిఉన్నారు. ఈ రోడ్డు వెంట బడా పొలిటికల్ లీడర్ల బత్తాయి తోటలు, భూములు కూడా వున్నాయి. అయినా ఎవరు కూడా పట్టించుకోలేదు. కొందరు తోటలు, మరికొందరు మెట్ట పంటలు సాగుచేస్తున్నారు. కంపచెట్లు పెరగడంతో ఎన్ని సార్లు స్థానిక మండల ప్రథినిధులకు, ప్రజా ప్రథినిధులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతోరైతులందరు కలిసి సొంతఖర్చులతో కంప చెట్లను తీసేశారు.

-పదేళ్లుగా ఇబ్బదులు పడ్డాము.. రైతు నులక వెంకట్ రెడ్డి.. కొత్తలూరు

గత పదేళ్లుగా కంపచెట్లు తొలగించక నానా ఇబ్బందులు పడ్డాము. అధికారులకు, ప్రజాప్రది నిధులకు విన్న వించినా వారికీ కను విప్పు కలుగ లేదు. తరచూ ప్రమాదాలు జరిగాయి. రైతులందరం కలిసి ఎకరానికి 1000 నుంచి 2000 లు వసూలుచేసి చెట్లను తొలగించాము.

-ఇప్పుడు మాకు ఎలాంటి ఇబ్బంది లేదు

రైతు... సైదరెడ్డి.. కొట్టాల

ఇప్పుడు కంపెచెట్ల తీసేసాము. మాకు వ్యవసాయ భూములకు వెళ్లాలంటే ఎలాంటి ఇబ్బంది, భయం లేకుండా వెళుతున్నాము. చీకటైనా రోడ్డు మంచిగా వెడెల్పు గా కనిపిస్తుంది.

అన్నదమ్ముల మధ్య చిచ్చు పెట్టిన భూ వివాదం

- ఒకరిపై ఒకరు దాడి
- నలుగురికి తీవ్ర గాయాలు.. ఆస్పత్రిలో చికిత్స
- 14 మందిపై కేసు నమోదు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కొన్నేండ్లుగా నివురుగప్పిన నీరులా ఉన్న భూతగదా ఒక్కసారిగా భగ్గుమంది. భూపంపకంలో తేడాలు వచ్చాయని కొన్నేండ్లుగా పంచాయతీలు పెట్టుకుని పోలీస్ స్టేషన్ వరకు వెళ్లారు. అయిన పంచాయతీ తెగతెంపులు కాకపోవడంతో చేసేదేమీ లేక నలుగురు అన్నదమ్ముల్లో ముగ్గురి కుటుంబీకులు, మరోకరి కుటుంబంపై కర్రలు, ట్రాక్టర్ రాడ్డులతో విచక్షణ రహితంగా దాడీ చేసి తీవ్రంగా గాయపర్చారు. ఈ సంఘటనలో సుమారు నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా మరికొంతమందికి స్వల్పగాయాలు అయ్యాయి. వీరంతా నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో ఇరువురి ఫిర్యాదుల మేరకు నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదాబాబు ఇరువర్గాలకు చెందిన 14 మందిపై కేసులు నమోదు చేశారు.

వివరాల్లోకి వెళ్లితే ..నల్లగొండ మండలంలోని నర్సింగ్ భట్ల గ్రామానికి చెందిన కారింగు వీరయ్యకు గ్రామంలోని 64,65,66,68 సర్వే నెంబర్లల్లో సుమారు 56.14 ఎకరాల భూమి ఉంది. ఇతనికి ఎల్లయ్య, రామయ్య, మారయ్య, పిచ్చయ్య అనే నలుగురు కుమారులు ఉన్నారు. అప్పట్లో వీరు అన్నదమ్ములు అంతా గోలుసుతో కాకుండా తాళ్లలో కొలతల ప్రకారం భూపంపకాలు చేసుకున్నారు. ఇందులో కొంత వీరందరికి సమభాగాలు కాకుండా ఇసుకవాగు ఉండడంతోపాటు భూముల స్వరుపాలను బట్టి హెచ్చుతగ్గులుగా పంపకం చేశారు. ఈ పంపకంలో ఎల్లయ్యకు 13 ఎకరాలు, మారయ్యకు 13.30 ఎకరాలు, పిచ్చయ్యకు 14.10 ఎకరాలు రామయ్యకు 15.20 గుంటల భూమి పంపకంలో వచ్చింది. ఆదే పంపకాన్ని గత కొన్నేండ్లుగా సాగు చేసుకుంటున్నారు. కాలక్రమేణ ఆ భూములు కూడా సారవంతం కావడం, బాటలు, కాలువలు సక్రమంగా లేకపోవడంతో నలుగురు అన్నదమ్ములు, వారి కుటుంబ సభ్యులు ఇటీవల సమాన బాగాలు చేసుకోవాలని పంచాయతీ నిర్వహించారు. ఇందులో రామయ్య కుటుంబీకులు మినహా మిగతా వారంతా ఒకతాటిపైకి రావడంతో అందరూ 13.30 ఎకరాల భూమిని సమానంగా పంచుకున్నారు. రామయ్య భాగంలో 15.20 (అదనంగా 1.20 ఎకరాలు) ఎకరాల భూమి ఉంది. ఇందులో కొంత భూమి పనికిరాకుండా ఉండడంతో దాన్ని మినహాయించి మిగతా భూమిని సమానంగా పంపకాలు చేయాలని పంచాయితీ పెట్టడంతో అన్నదమ్ముల కొడుకుల మధ్య భూతగాదాలకు దారితీసింది. రామయ్య ఇటీవల కాలం చేయగా ఆయన పేరున ఉన్న 15.20 ఎకరాల భూమిని తన కొడుకులు బిక్షం, సైదులు సమాభాగాలుగా పంచుకున్నారు. దీంతో మిగతా కుటుంబీకులు కూడా పంచాయతీ నిర్వహించారు. దీనికి వారు గతంలో జరిగిన పంపకంలో కొంత స్వేద్యంకాని భూమి ఇవ్వడంతో మేము తీవ్రంగా నష్టపోయామని అంతే భాగంలో ఉంటామని చెప్పారు. ఈ పంచాయితీ కొన్నేండ్లుగా గ్రామంలో పెద్ద మనుషుల సమక్షంలో పలుమార్లు నిర్వహించారు. అక్కడ పంచాయితీ పరిష్కారం కాకపోవడంతో పోలీస్ స్టేషన్ కు కూడా వెళ్లారు. అక్కడ కూడా ఏకాభిప్రాయం రాకపోవడంతో కోర్టుకు వెళ్లాలని పోలీసులు సూచనలు చేశారు. ఈక్రమంలో బుధవారం రోజున రామయ్య కుమారులు సైదులు, బిక్షంలు నాటు వేశారు. ఇది తెలిసిన మిగతా కుటుంబీకులు ఆదేరాత్రి వెళ్లి పంచాయితీలో ఉన్న ఎకరం 20 గుంటల భూమిని ట్రాక్టర్లతో దున్ని చెడగొట్టారు. ఈ విషయం తెలిసిన సైదులు, బిక్షం కుటుంబీకులు గురువారం అక్కడికి వెళ్లడంతో వారి మధ్య గొడవ జరుగగా వెంటనే కర్రలు, ట్రాక్టర్ల రాడ్లు తీసుకుని వచ్చి సైదులు, బిక్షం కుటుంబ సభ్యులపై విచక్షణ రహితంగా దాడి చేశారు. అడ్డువచ్చిన మహిళలపై కూడా దాడి చేశారు. ఇరు వర్గాలు కూడా దాడి చేసుకోవడంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తతంగా మారింది. చుట్టుపక్కల వాళ్లు వచ్చి వారిని విడిపించగా గాయలైన వారిని అసుపత్రికి తరలించారు. ఇరువర్గాల వారు ఫిర్యాదు చేయడంతో 14 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ సైదాబాబు తెలిపారు.

రేకుల షెడ్డును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-చివ్వెంల

రౌడీలతోని బెదిరించి తన ప్లాట్ లో ఉన్న కడీలను, బోరును, రేకులతో నిర్మించిన షెడ్డును రౌడీలతో ధ్వంసం చేసి మాపై దాడి చేసిన కుడకుడ గ్రామ మాజీ సర్పంచ్ భర్త గొడ్డేటి సైదులు అతని అనుచరులపై చర్యలు తీసుకోవాలని బాధితులు బెజ్జంకి జోగిరెడ్డి, కొండ్ర సతీష్ డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడకుడలో అర్ధరాత్రి సైదులు, ఆయన అనుచరులు ధ్వంసం చేసిన వారి సొంత ప్లాటు వద్ద విలేకరులతో మాట్లాడారు. కుడకుడ రెవెన్యూ శివారులోని సర్వేనెంబర్ 95, 98 లో 2008లో వెంచర్ చేశారని అన్నారు. ఇదే వెంచర్ లోని భూమి తమ సొంత గ్రామమైన నూతనకల్ మండలం చందుపట్ల గ్రామంలో ఎనిమిది ఎకరాలు అమ్మి 533 గజాలను 2011లో కొనుగోలు చేశామన్నారు. అప్పటినుండి తమ అధీనంలోనే ప్లాట్ ఉందన్నారు. గత నెల 28 న రూ.5 లక్షలు ఖర్చు చేసి మా ప్లాట్ చుట్టూ ఫెన్సింగ్ వేసి, రేకులతో షెడ్డు నిర్మించి, బోర్ వేశామన్నారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో మాజీ సర్పంచ్ భర్త సైదులు 20 మంది రౌడీలతో, రెండు ట్రాక్టర్లను వేసుకొని, 4 కార్లల్లో మారణ ఆయుధాలతో మా ప్లాట్ లోకి వచ్చి అక్కడ ఉన్న ఇద్దరు వ్యక్తులను బెదిరించి ప్లాట్ చుట్టూ వేసిన కడీలను, బోరును, షెడ్డును పూర్తిగా ధ్వంసం చేసి తమ కుటుంబాన్ని సైతం చంపుతానని బెదిరించి వెళ్లిపోయారని అన్నారు. ఇదేంటని సైదుల్ని ప్రశ్నిస్తే కుడకుడ మొత్తం నాది అని, ఇక్కడ ఎవరైనా వ్యాపారాలు చేయాలన్నా, ప్లాట్లు కొనుగోలు చేయాలన్నా నా పర్మిషన్ ఉండాలని, ఆ భూమి నాది అని బెదిరిస్తున్నాడని వాపోయారు.

ఈ విషయమై చివ్వెంల ఎస్సై వెంకట్ రెడ్డిని వివరణ కోరగా ఉన్నతాధికారులతో మాట్లాడి షెడ్డు, కడీలు ధ్వంసం చేసిన వారిపై కేసులు నమోదు చేశామన్నారు.వ్యాపారస్తులను బెదిరించి ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరం



నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

తల్లిపాలు అన్నింటికన్నా శ్రేయస్కరమని, పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లిపాలు పట్టిం చాలని సెక్రెటరీ నాగేశ్వరరావు, అంగన్వాడీ టీచర్ శ్రీదేవి అన్నారు. గురువారం మండలంలోని నెల్లికల్ గ్రామంలో అంగన్వాడీ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు పట్టించడం వలన బిడ్డకు మొదటి టీకాగా పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడీ టీచర్లు నాగేశ్వరి, రమాదేవి, ఆశా వర్కర్లు మరియమ్మ, నాగమణి, ఏఎన్ఎం భవాని తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర: తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని పుట్టిన అరగంట వ్యవధిలోనే బిడ్డకు తల్లిపాలు పట్టించాలని అనుముల ప్రాజెక్టు అంగన్వాడీ సూపర్ వైజర్ గౌసియా బేగం అన్నారు. గురువారం తల్లి పాల వారోత్సవాలలో భాగంగా మండలం లోని చలకుర్తి సెక్టార్ కుంకుడు చెట్టు తండా 01 అంగన్వాడీ కేంద్రం లో తల్లిపాల వారోత్సవాల గురించి అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లక్ష్మి, ఆశావర్కర్లు, ఏఎన్ ఎం, ఆయా గర్భవతులు, బాలింతలుపాల్గొన్నారు.

చిట్యాల : అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని ఉరుమడ్ల,వనిపకల గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలు గురువారం నిర్వహించారు.. ఈ సందర్భంగా పల్లె దవాఖాన డాక్టర్ అర్. మాధవి మాట్లాడుతూ తల్లి పాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎమ్ సిద్ది వీర సోమయ్య ,ఏఎన్ఎం అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గర్భవతులు, బాలింతలు, తదితరుల్లు్లొన్నారు .

అడవిదేవులపల్లి : తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్.వైజర్ నాగమణి ఆధ్వర్యంలో తల్లిపాలవారోత్సవాలు నిర్వహించి ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు వచ్చే పశు పచ్చని ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా తో సమానమన్నారు..ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కిశోర బాలికలు గ్రామస్తులు పాల్గొన్నారు.

హుజూర్నగర్ : ఆగస్టు ఒకటి నుండి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న గ్రామ ఆరోగ్య పోషక ఆహార వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఐదో వార్డులో అంగన్వాడి టీచర్ ఆకుల రజిని ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు ఒకటి నుండి ఆరు నెలల వరకు తల్లిపాలు చాలా అవసరమని వాటిలో ఉండే పోషక విలువలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ సుజాత ఆర్పీలు మాధవి మారమ్మ తల్లులు కాజు మంజు శారద పాల్గొన్నారు.

గెజిట్‌ను రద్దు చేయాలి

- ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లింగయ్య, వెంకన్న

నవతెలంగాణ-సూర్యాపేట

వికలాంగుల వైకల్య ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు నిబంధనలను కఠినతరం చేస్తూ 2016 ఆర్పీడబ్ల్యూడి చట్టంలోని సెక్షన్ 20కి సవరణలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ముసాయిదాను నోటిఫికేషన్ గెజిట్ ను రద్దు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అర్వపల్లి లింగయ్య, వీరబోయిన వెంకన్న గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ట్రైని ఐఏఎస్ పూజా ఖేడ్కర్ పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వైకల్య ధ్రువీకరణ పత్రం పొందేందుకు నిబంధనలను కఠినంతరం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం సరికాదని పేర్కొన్నారు. ఇప్పటి వరకున్న నిబంధనల ప్రకారం వైకల్య ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు దారులు నివాస రుజువు, ఫోటో మాత్రమే సమర్పించాల్సి ఉండేదని పేర్కొన్నారు. సవరించిన నిబంధనల ప్రకారం 6 నెలలలోపు దిగిన ఫోటో, ఆధార్ కార్డు తప్పని సరిగా సమర్పించాలని పేర్కొన్నారు. వైకల్య ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తులను స్వీకరించడానికి ,ప్రాసెస్ చేయడానికి వైద్య అధికారులు మాత్రమే సమర్థులుగా పరిగణించాలని ముసాయిదాలో సవరణలు ప్రతిపాదించడం సరికాదని తెలిపారు. 40 శాతం లోపు ఉన్నా వారికి తెలుపు కార్డు, 40-80 శాతం వైకల్యం ఉన్నవారికి పసుపు కార్డు, 80 నుండి 100 శాతం ఉన్నావారికి బ్లు కార్డులు జారీ చేయాలని చేసిన ప్రతిపాదన సరికాదని పేర్కొన్నారు. గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేయాలని, వైకల్య ధ్రువీకరణ పత్రం పొందడానికి మార్గదర్శకాలు సులభతరం చేయాలని డిమాండ్ చేశారు.

ఇటుకులపహాడ్ గ్రామానికి బాడీ ఫ్రీజర్ అందజేత

నవతెలంగాణ - శాలిగౌరారం



శాలిగౌరారం మండలం ఇటుకులపహాడ్ గ్రామంలో చైత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో తన తండ్రి యంగలి అంజయ్య జ్ఞాపకార్థం ఫౌండేషన్ చైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్ బాడీ ఫ్రీజర్ ను గురువారం గ్రామస్తులకు అందజేశారు.ఈ సందర్భంగా రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ గ్రామం తో పాటు పరిసర గ్రామాల వారు ఎవరు మరణించిన ఉచితంగా బాడీ ఫ్రీజర్ ను అందుబాటులో ఉంచున్నట్లు తెలిపారు. చైత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ పూజలు

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులో జాతీయ రహదారిపై గల శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం రాత్రి కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి ఆలయంలో అర్చకుడు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనం అందజేశారు. గత పార్లమెంటు ఎన్నికల సందర్భంగా విజయం సాధించి కేంద్ర మంత్రిగా పదవి బాధ్యతలను పొందినందుకుగాను ఆలయంలో మొక్కులను ఆయన తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

- డీవైజేఏసీ చైర్మెన్ ఎర్ర కృష్ణ జాంబవ్

నవతెలంగాణ-చింతపల్లి

మందకృష్ణ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని డివైజేఏసీ దేవరకొండ చైర్మెన్, న్యాయవాది ఎర్ర కృష్ణ జాంబవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత ఎస్సీ వర్గీకరణ అంశం వివిధ దశలాల్లో, ఎన్నో రూపాలల్లో పోరాటం చేస్తూ, మిలిటంట్ ఉద్యమాలకు శ్రీకారం చుట్టిన దండోరా ఉద్యమం నేటికీ ఒక గట్టానికి రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ముఖ్యంగా అధినేత మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నడిచిన ఈ ఉద్యమానికి అన్ని తనై నేడు జాతికి అంకితం చేసిన గొప్ప నేత అన్నారు. ఎస్సీ ఎస్టీ ఉప కులాలకు విద్య ఉద్యోగాల్లో అన్యాయం జరుగుతుందని ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అవసరమని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రక ఘట్టమని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులకు కార్యకర్తలకు సూచించారు.

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మిర్యాలగూడ



30ఏండ్లుగా మంద కృష్ణ మాదిగ చేసిన పోరాటం ఫలితమే ఏబీసీడీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు జరిగిందని కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ అన్నారు. కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఆర్టీవో కార్యాలయం వద్ద మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు శ్రీనివాస్ (అడ్వకేట్), మంద సైదులు, చిన్నపంగు శ్రవణ్ కుమార్, ఉబ్బపల్లి రాజశేఖర్, ఊర రామకృష్ణ, దైద వెంకటేశ్వర్లు, ఉబ్బపల్లి ఎల్లయ్య, గుడపూడి శ్రీనివాస్, పోలేపల్లి రాము, అశోక్ రాథోడ్, మోహన్, దైద సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పు సందర్భంగా గురువారం కొండమల్లేపల్లి పట్టణంలో స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మారుపాక గోపాల్ , మండల ఇన్చార్జి ఎద్దుల ఎల్లయ్య, టౌన్ అధ్యక్షులు అందుగుల తిరుపతయ్య, మాజీ సర్పంచులు గడ్డం శ్రీరాములు, పంది రుద్రమ్మ శ్రీను, అందుగుల లింగయ్య ఆదిరాల రమేష్, యాదయ్య, సాలయ్య శ్రీనివాసులు ,నాగయ్య గిరి పాల్గొన్నారు.

ఫోటో పెట్టుకోవాలి

చింతపల్లి : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ జరిగిందని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. గురువారం చింతపల్లి మండలంలోని అంబేద్కర్ విగ్రహం ముందు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చరిత్రక తీర్పును ఇచ్చిన సుప్రీం కోర్టు ధర్మాసనానికి ధన్యవాదాలు తెలిపారు.గత 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత ఎస్సీ వర్గీకరణ అంశం వివిధ దశలాల్లో, ఎన్నో రూపాలల్లో పోరాటం చేస్తూ, మిలిటంట్ ఉద్యమాలకు శ్రీకారం చుట్టిన దండోరా ఉద్యమం నేటికీ ఒక గట్టానికి రావడం చాలా సంతోషంగా ఉంది తెలిపారు. పల్లె పల్లెనా ఎంఆర్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగకు ధన్యవాదములు తెలుపుతూ, ఈ ఉద్యమంలో అసులుబాసిన అమరవీరులకు నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అభిమానులు వికలాంగులు పాల్గొన్నారు.

నిడమనూరు: 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటమే ఎస్సీ వర్గీకరణ అని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొజ్జ చిన్న టీఎమ్మార్పీఎస్ నాగర్జున సాగర్ నియోజక వర్గ అధ్యక్షుడు గన్నేపాక లక్ష్మణ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ న్యాయబద్ధమైన ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం అనేకమంది పోరాటాలు చేస్తూ అనేకమంది ప్రాణ త్యాగాల ఫలితంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వింజమూరు కరుణాకర్ బొజ్జ యేసు ఆదిమల్ల ఎల్లయ్య వింజమూరు ప్రభాకర్ చిత్రం అన్నయ్య మెరుగు మధు తుకారాం పాటకోటి రమేష్ గురుపాటి వెంకటేశం నాగిల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ ఎస్: మూడు దశాబ్దాల కల ఎస్సీ వర్గీకరణ సుప్రీం కోర్టు తీర్పు ద్వారా నేడు నెరవేరిందంటే మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ అన్నారు. భారత ప్రధాని గౌరవ నరేంద్ర మోదీ జీ సహకారం, జాతీయ, రాష్ట్ర స్థాయిలో అనేక మంది నాయకుల మద్దతు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కార్యకర్తల కృషి ఫలితంగానే గురువారం మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేయడం వర్గీకరణ తీర్పు వెలువడిందని, ముప్పైయేండ్ల కల సాకారం కావడం హర్షణీయమన్నారు. ఎందరో మాదిగ, మాదిగ ఉపకులాల నాయకులు ప్రాణత్యాగాలు చేశారని, భవిష్యత్తు బిడ్డల కోసం ఎందరో ఈ పోరాటంలో జీవితాలను త్యాగం చేశారని వారందరికి ఈ తీర్పు అంకితమని అన్నారు. వర్గీకరణ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు కనుకు%&%ట్ల వెంకన్న మాదిగ, ములకలపల్లి మల్లేష్ మాదిగ, కోడి రవి మాదిగ , తిప్పర్తి గంగరాజు మాదిగ, తిప్పర్తి బిక్షం మాదిగ ,ములకలపల్లి మధు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.


సూర్యాపేట కలెక్టరేట్: ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో మహనీయులు అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. .30 ఏళ్లుగా మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు న్యాయమైన ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో అమరులైన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి కొనియాడారు. సుప్రీంకోర్టు తీర్పు ను మాదిగ, మాదిగ ఉపకులాల విజయంగా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుప్రీం తీర్పును అనుసరించి వర్గీకరణ ఫలాలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ సాక్షిగా ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం నేతలు వల్లాస్ ప్రవీణ్, శ్రావణ్ వల్లపట్ల రవి, నాగరాజు, వెంకన్న , ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: 30 ఏండ్ల ఎస్సీ వర్గీకరణ కల సాకారం అయిందని ఎంఆర్పీఎస్, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ అన్నారు. గురువారం పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి మాట్లడినారు. మంద కృష్ణమాదిగ నాయకత్వంలో పనిచేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, పట్టణ, సీనియర్ నాయకులకు, మాదిగ జాతి రక్త బంధువులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ మాదిగలు భవిష్యత్ కార్యాచరణకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నాయకులు గాలి శ్రీనివాస్ నాయుడు, ఎంఎస్ పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, యలమర్తి రాము మాదిగలు, జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్య రాజు మాదిగ, ముఖ్యయ రవి, మోశయ్య, సత్యరాజు మాదిగ పాల్గొన్నారు.

చిలుకూరు: ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై గురువారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో మాదిగలు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా పడిన శ్రమకు ఫలితం వచ్చిందన్నారు. తెలంగాణ ఆంధ్ర కలిపి 80 లక్షల మాదిగలకు మంద కృష్ణ మాదిగ ఆరాధ్య దైవం అంబేద్కర్ అంతటి వ్యక్తి అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మల్లెపంగు సూరి సిద్దెల శ్రీను ముదిగొండ సురేష్ వడ్డేపల్లి రామకృష్ణ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-చండూరు



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం మున్సిపాలిటీలోని లబ్ధిదారులకు మొత్తం రూ.9,11,500 చెక్కులను మున్సిపల్ వైస్ చైర్మెన్ దోటిసుజాత వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో అపార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోడి శ్రీనివాసులు , కౌన్సిలర్ కొండ్రెడ్డి యాదయ్య, జిల్లా నాయకులు ,కల్మికొండ జనార్దన్, ,రామూర్తి , కల్లెట్ల మారయ్య,భూతారాజు వేణు,దశరథ,ఐతరాజు మల్లేష్,గుండాల జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ



తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేయాలి

- తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ని విడుదల చేసిన కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

తల్లిపాల ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో పోషణ అభియాన్‌లో భాగంగా తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ని విడుదల చేసి మాట్లాడారు. జిల్లా మహిళ శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమం వారి ఆధ్వర్యంలో ఈ నెల 1 నుండి 7 వరకు తల్లిపాల నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రైవేటు ప్రసూతి ఆసుపత్రులలో ప్రసవించే తల్లులకు సహకరించి తల్లిపాల ప్రాముఖ్యతను ప్రోత్సహించాలని అన్నారు. మహిళ గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవనంతరం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిపాల ప్రాముఖ్యత పోషకాహారం మొదలైన వాటిపై వార్డ్, గ్రామ అలాగే మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళాశిశు సంక్షేమ అధికారి నరసింహారావు, షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి లత, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్ణయాన్ని స్వాగతిస్తూ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే నేడు ఫలితాలు తమకు అనుకూలంగా వచ్చాయని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఎంఆర్పిఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించి తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో పూలే అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లగుండ్ల సోమయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కందుకూరి శ్రీను, కందుకూరు లక్ష్మయ్య ,పేరాల వీరేష్ కందుకూరి అంబేద్కర్ కందుకూరి బాబు , పత్తేపురం యాదగిరి, సామాజిక ఉద్యమనాయకులు కొత్తగట్టు మల్లయ్య, కడెం లింగయ్య, తన్నీరు రాంప్రభూ నలుగురి రమేష్ పాల్గొన్నారు.

ప్రయాణంలో జాగ్రత్తలు తీసుకోవాలి: ఎస్ఐ

నవతెలంగాణ-నిడమనూరు

ప్రయాణం చేసే సమయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఎస్సై గోపాలరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని బుక్కమంతలపాడు గ్రామానికి చెందిన ధర్మారపు మనోహార్ లారీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గత నెల 6న జరిగిన ప్రమాదంలో చేయి కాలు ఇరగడంతో మిర్యాలగూడ డీసీఎం తోటి డ్రైవర్లు ఎస్ఐ గోపాల్ రావు చేతుల మీదుగా 20 వేల నగదు 50 కేజీల బియ్యం ను మనోహార్ కి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ జరగాలంటే ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డ్రైవింగ్ చేసే సమయంలో పరిస్థితులను గమనిస్తూ ఉండాలని సూచించారు. తోటి డ్రైవర్ ప్రమాదానికి గురైన విషయం తెలుసుకొని అండగా నిలిచిన డ్రైవర్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జంపుల శివ గిరి కృష్ణ దుర్గ సలీం సతీష్ నాగయ్య నాగరాజు వెంకన్న నజీర్ నాగుల్ మీరా మధు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ నివారణ పై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-కొండమల్లపల్లి

నిషేధిత డ్రగ్స్ నివారణ పైన గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని శ్రీ క్రాంతి జూనియర్ కళాశాలలో సిఐ. ధనుంజయ గౌడ్, ఎస్సై రామ్మూర్తిల ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి, గుట్కా, పాన్, సైబర్ మోసాలు నిషేధిత మాదక ద్రవ్యాల చెడు అలవాట్ల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు గురికాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, చూపే మంచి బాటలోనే నడవాలని మైనర్ విద్యార్థులు ఎవరు కూడా ద్విచక్ర వాహనాలను నడపరాదని చెడు అలవాట్ల వలన సమాజంలో జరిగే నష్టాల, చట్టాల గురించి వివరించారు. ప్రతి విద్యార్థి చదివే లక్ష్యంగా ఎంచుకొని చదివి తమ తల్లిదండ్రుల కలలను సహకారం చేస్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు, దిండిగళ్ళ అశోక్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాలే బిడ్డకు రక్షణ

నవ తెలంగాణ-గరిడేపల్లి

తల్లిపాలే బిడ్డకు రక్షణ అని బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలను త్రాగించాలని అంగన్వాడీ సూపర్వైజర్ రేవతి తల్లులను కోరారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ,యునిసెఫ్ సంయుక్తంగా ఆగస్టు మొదటి వారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో తల్లిపాల వారోత్సవాల అవగాహన సద్దస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలను మించిన దివ్య ఔషధం మరొకటి లేదని,అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు త్రాగించడమే గాక,ఆరు నెలల వరకు తల్లిపాలు త్రాగించాలని ఆ తర్వాత అనుబంధ ఆహారం గా ఫోషకాహారం తినిపించాలని తల్లులను కోరారు. ఈ కార్యక్రమంలో ఫోషన్ అభియాన్ కో ఆర్డినేటర్ రాజేష్,అంగన్వాడీ టీచర్ రాచమల్ల నాగమణి, సరస్వతి,అశాలుపాల్గొన్నారు.

మండల పంచాయతీ అధికారిగా మారయ్య



నవతెలంగాణ-నాగారం

నాగారం మండల పంచాయితీ అధికారిగా కే మారయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. తిరుమలగిరి నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేసిన ఎంపీఓ దారా శ్రీనివాస్ మునగాలకు బదిలీపై వెళ్లినట్టు తెలిపారు.

పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ-మునగాల

అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోకలతో కూడిన పౌష్టికఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులకు సూచించారు. గురువారం కృష్ణానగర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లల ఆహారంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. కేంద్రాల్లో ఉన్న పిల్లలతో కొద్దిసేపు ముచ్చటించారు.



పిల్లలకు అందించే ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పల్లె ప్రకృతివనాన్ని సందర్శించి పండ్ల మొక్కలు, నీడని ఇచ్చే మొక్కలు పెంచాలని సూచించారు. అనంతరం బరఖాత్ గూడెంలోని సంపదవనం సందర్శించి అక్కడ పెంచే మొక్కలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని ప్రకృతి వనాలలో మంచి మొక్కలు, ఔషధ మొక్కలు, పండ్ల మొక్కలు పెంచాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీఓ రమేష్ దీన్ దయాళ్, ఎంపిఓ భూపాల్ రెడ్డి, ఏపీఓ శైలజ, పంచాయితీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, కవిత పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు వెసులుబాటు కల్పిస్తూ ఆయా రాష్ట్రాలకు సుప్రీంకోర్టు అవకాశం కల్పించడాన్ని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ శ్రేణులు స్వాగతిస్తున్నాయని ఎంఎస్పి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ స్థానిక నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల వద్ద బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేస్తూ టపాకాయలు కాల్చారు. ఆగస్టు 1న దేశ అత్యున్నత న్యాయవ్యవస్థ అయిన సుప్రీంకోర్టు ఎస్సీ, ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం ఎంతో సంతోష దాయకమన్నారు. మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాలుగా ఎలాంటి విరామం లేకుండా ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని నడిపి, ఎన్నో అవమానాలు ఎదురైనప్పటికీ ఒక్క అడుగు వెనక్కి వేయకుండా, మొక్కవోని దీక్షతో మాదిగ జాతి తరఫున నిలబడి పాలకులకు ఎదురు నిలిచి నేడు విజయాన్ని సాధించడం మాదిగ జాతికి గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్, మాదిగ, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి శ్రేణులు మేడి శంకర్, కొమిర స్వామి కురుపాటి కమలమ్మ, విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పెరిక శ్రీనివాస్, బొజ్జ దేవయ్య, తరి ఏడుకొండలు, మాసారం వెంకన్న, శంకర్, మధు, మరియు బిజెపి నాయకులు పోతేపాక సాంబయ్య, పెరిక ముని కుమార్, పోతేపాక లింగస్వామి, కొత్తపల్లి వెంకటేష్, చింతా శివరామకృష్ణ, న్యాయవాది మేడి ప్రమీల, వేణు మరియు ప్రజాసంఘాలు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

నవతెలంగాణ-తుంగతుర్తి

స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు మాచర్ల అనిల్ అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆర్‌బీఎస్ కే అద్దె వాహనాల ఒప్పంద గడువు ముగియంతోనే కొత్తవారికి అవకాశం జిల్లా అధికారులు కల్పించారని అన్నారు.అంతేగాని బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే పై చేసిన ఆరోపణలో ఎలాంటి వాస్తవం లేదని అన్నారు. ఆర్ బి ఎస్ కే పథకం కింద మార్చి 31 వరకు మాత్రమే వారి వాహనాలకు పర్మిషన్ ఉందని పేర్కొన్నారు. కానీ గతంలో వాహనాలు నడుపుకున్న వారు కావాలని ఆగస్టు నాటికి నడిపించుకోని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణ చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

పెన్ పహాడ్ ఎంపీఓగా సంజీవయ్య

నవతెలంగాణ-పెన్ పహాడ్



మండల పంచాయతీ అధికారిగా దాసరి సంజీవయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. కాగా వీరు గతంలో ఆత్మకూర్ ఎస్ మండల ఎంపీవోగా విధులు నిర్వహించి బదిలీపై మండల ఎంపీఓగా విచ్చేశారు. మరియు సీనియర్ అసిస్టెంట్ గా జి ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. మండలంలో ఎంపీఓగా డిప్యూటేషన్ లో పనిచేసిన నరేష్ సెలవుల్లో ఉండగా, సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించిన వల్యాద్ బేగం జెడ్పీ కార్యాలయానికి బదిలీపై వెళ్ళినట్లు ఎంపీడీవో వెంకటేశ్వరరావు తెలిపారు.

మరోసారి రైతుల్ని మోసం చేసిన కేంద్ర బడ్జెట్

నవ తెలంగాణ -మిర్యాలగూడ రూరల్

కేంద్ర ప్రభుత్వం మోసపూరిత బడ్జెట్ ప్రవేశపెట్టిందని సీపీఐ జిల్లా కార్యదర్శి బంటు వెంకటేశ్వర్లు ఆరోపించారు. కేంద్ర బడ్జెట్ కు నిరసనగా మండలం లోని యాద్గార్ పల్లి గ్రామంలో గురువారం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని అన్నారు. ఎరువులు ఇస్తున్న సబ్సిడీలో కోత పెడుతుందని అన్నారు.14 వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలను పెంచామని ఆర్థిక మంత్రిగారు ప్రకటించి స్వామినాథను కమిటీ సిఫారసును ప్రకారంగా రైతులు పెట్టిన పెట్టుబడికి 50% కలిపి మద్దతు ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు చట్టబద్ధత కల్పించాలని వారన్నారు కార్పొరేట్లకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తూ ప్రభుత్వం దేశంలో సగం మందికి పైగా ఉపాధి చూపిస్తుందని వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించలేదని ఆరోపించారు. సహకార రంగానికి బదా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు పూనుకుంటుందని ఆహార సబ్సిడీ గానీ వడ్డీ మాఫీ పథకానికి గాని వ్యవసాయ పరిశోధనలకు గాని పెరిగిన బడ్జెట్ కు అనుగుణంగా కూడా నిధులు పెంచలేదని న్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు ఎర్రబోతు పద్మ రైతులు కన్న కంటి శీను బంటు రామస్వామి టీ లక్ష్మయ్య వెంకన్న రవి నాగయ్య బిక్కం సాబ్ గువ్వల వెంకటయ్య చింతమల రాములు రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు

నిరుపేదలను ఆదుకోవడమే

గాంధీజీ ఫౌండేషన్ ఆశయం

నవతెలంగాణ-చండూరు



ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలిపారు. గురువారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌లు 8వ నెల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకుంటున్న గాంధీజీ ఫౌండేషన్ ను అభినందించారు. భవిష్యత్తులో గాంధీజీ ఫౌండేషన్ పేదలకు మరిన్ని సేవలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సంకోజు వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి, పాలకూరి కిరణ్, కృష్ణయ్య, ఆనంద్,వెంకటేశ్వర్లు, వెంకన్న, శివప్రసాద్, మణిశంకర్, లింగస్వామి, ఆంజనేయులు, నాగరాజు, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.